The first Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందా రూ ౬-౦-౦ అర్థ ,, ,, ౩-౦-౦ విడి ప్రతిక ౦-౧-౦	GOLKONDA PATRIKA HYDERABAD, Dn.) MONDAY 11-2-1935	ప్రకటనలకు వెల ప్రత్యేకము

103886

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ మాఘ శు॥ ౮ సోమవారము ౯-౫-౪౪౫. { సంచిక ౭౫

ప్రకటన

దక్షిణహైదరాబాదు పట్టణమున మషీరాబాదులో నెలకొల్పబడిన కుటీర పరిశ్రమాలయమునకు (గవర్నమెంటు కాటేజిఇన్‌స్టిట్యూటు) "పేముబెత్తపు సామానుచేయుట—తట్టలుతయారుచేయుట ,, Rattan Furniture and basket making యందు మంచి అనుభవమును, సామర్థ్యమును కలిగిన ఒకమాస్టరు నెలకు హాలీ రూ॥ 50/ ఏబదిరూపాయల వేతనమున కావలయును.

ముల్కీయగు వానికి ప్రాశస్త్యమీయబడును. దరఖాస్తులు 15వ ఫర్వర్డి 44ఫసలీ లోపుగా యీక్రిందిచిరునామాకు చేరునటుల పంపవలయును.

సూపరింటెండెంటు.
గవర్నమెంటు కాటేజి ఇన్‌స్టిట్యూటు
మషీరాబాదు రోడు, హైదరాబాదు (దక్కన్)

మా చిన్నకథ —

నా స్వప్నము

ఎ. సీతమ్మ

అర్ధరాత్రసమయము. రాత్రి పండ్రెండుగంటలు దాటినది. ప్రకృతియంతయు నిశ్శబ్దతను వహించియున్నది. ప్రాణికోట్లన్నియు నిద్రాదేవి యొడిలో పాటలకు సొక్కి ఆమె యొడియందు పవళించి సుషుప్తిననుభవించుచున్నవి. రోదసీగవాక్షమును జీల్చుకొనివచ్చిన మేఘములు ప్రకృతి సౌందర్యమునంతయు తుషారవృష్టిని జల్లుకొనుచుండెను. పరపుజట్లకు మేల్కొనెడిపక్షుల కలకలములు మాత్రము సుప్పుడప్పుడు వినవచ్చుచుండెను. అరా(?) గోలయందు నేను సౌధాగ్రమున ఎంతసేపట్లు నిలబడియుంటినో తెలియదు. అచ్చట నేదగ్గరగానున్న కర్మాగారము గంటలి గడియారము టంగ్ టంగ్ మని రెండుగంటలు కొట్టగ ఉలికిపడితిని. అప్పటికేనిద్రాదేవి నాదరిజేరలేదు. నేనుగూడ ఎలకోళ్ళపై దరిజేరనిష్టపడకుంటిని. ఇంకను నిలబడి యాగంభీరాకాశమును జూచుచుంటిని. ప్రకృతికాంతి తాల్చిన శుభ్రవస్త్రములవలన జనులమనస్సులకు నూతనవికాసములు జేకూర్చు శుభపక్షమువలె మాకూడ, చిరతపస్వుల యవస్థగాంచి చింతించుచున్నదోయన్నట్లు మ్లానవదనయై మిక్కిలి మలినమగు నీలాంబరమును ధరించి సుషుప్తిననుభవించుచున్నట్లున్న యానీలనిగగనకాంతి నామనస్సుగూడ ప్రకృతికాంత ననుసరించుచుండెను. స్త్రీలు స్వమతగృహములలోనో (?) అనగా మేనమామలు, మేనత్తకొడుకును ఇత్తరాశిలేక ఇరుగుపొరుగుయిండ్లలోనో, గ్రామాంతరములవారిలోనో పెండ్లియాడి దాస్యము చేయుటకేనగుచుండె. పురుషులు ఖండాంతరములవారినైనను దాస్యముచేయుటకు వెదకుచున్నను వారికో దాస్యప్రమాదము కలుగుచున్న దేయని ప్రకృతికాంతతోసహా నెనుగూడ ఒకకన్నీటిబొట్టును వదలితిని. ఇంతలో వలదన్నకోలనివచ్చెను నిద్రాదేవి నన్నావహించెను. నేను స్వప్నలోకమునబడితిని.

ఒకచిత్రమైనశబ్దము మాయింటిముందుకేవచ్చుచున్నట్లుండెను. కొంతసేపటికాశబ్దము మరింత హెచ్చి ఏదోపిట్టలెరకొళము నుండి మాయింటిముంగరికివచ్చెను. అదిభూమిమీదికిదిగినంతనే దానిచెంతకేగితిని. అది యొకవిమానము. కానిమామూలుగా మనమిప్పుడు గాంచెడు విమానములవలెగాక నవరత్నఖచితమై దేదీప్యమానముగా వెలుగుచుండెను. నానిద్రర్ధములు వెలిగించినట్లు ఆవిమానమునందున్నరత్నములు మెరయుచుండెను. దానినుండియొక దివ్యపురుషుండుదిగి నాచెంతకువచ్చి నన్నువిమానమెక్కుమని ముదలయొసగెను. ఎందుకని యడుగుటకు కూడ నాకు ధైర్యము కలుగకుండెను. నేనావిమానమునందుకూర్చుంటిని. మా ఆకాశగమనయు సాగుచుండెను.

ఇంతలోనొకపట్టణము నాకన్నులయెదుట గనుపించుచున్నట్లుండెను. వివిధములైన శిల్పకళలచేనొప్పి బంగారుకలశములతోసహా "ఆలయముల నాహ్వానించుచున్నవా" యనునట్లు కొన్నిగోపురములుగూడ నాకన్నులయెదుట గాన్పించుచుండెను. మరికొంతసేపటిలోనె ఉన్నతసౌధములుగూడ గాన్పించెను. చిత్రవిచిత్రములచే నలంకృతములచేతను, వివిధసుమసౌరభముల వెదజల్లు స్ఫటికశిలావేదికలచేతను, తీగెలచెల్లిబిల్లిగనల్లుకొన్న వాటికలచేతను, ఆహా! యనిపించుచున్న వనములుగూడ కొన్నిగనబడి చనినవెంటనె యొకరాజసౌధప్రమహాద్వారము ప్రక్కనె నన్నతడుదిగమనియెను. నేనట్లుదిగుచుండగనె యొకయువతుల సరదసంకోచముతో చీనిచీనాంబరధరుడును, చూచినంతనె గౌరవభావము గలిగించెడు వంటిదిగొప్ప శరీరముగలవాడునగు ఒకమహాపురుషుడు గానవచ్చెను. ఆతడుధరించిన హారములనుబట్టియు, అతనితలయందుగల కిరీటమునుచూచినను, అతడుమన ఇంగ్లీషువారలకు జెందినవాడుగాక పురాణములలో వర్ణింపబడిన వ్యక్తివలెగాన్పించుచుండెను. ఏలనన, అతడుధరించిన భూషణములన్నియు ఇంగ్లీషువారి వాగరిక పద్ధతివలె సాక్షిపనిగాక చెక్కడపుపనితో జేయబడియుండెను. అతడునన్ను గాంచి నన్నుగొనిపోయిన వ్యక్తితో నిట్లనియెను. "ఓరీ! ఈస్త్రీయెవరు? ఈమె నెచటనుండి గొనివచ్చితివి? ఈవిమానమునుండి యీమె దిగుటకు కారణమేమి! ఈమె మానవలోకమునుండి వచ్చినట్లున్నది. మానవపురిట్టి విమానములెక్కుటకును, యీలోకములు దర్శించుటకును యజ్ఞయాగాదిక్రతువులు జేసినవారికగనుండవలెను. అట్లుండనమె యిచటికెట్లువచ్చె" నని యడిగెను. ఆమాటలువిని నాశరీరము మున్నెన్నడెరుగని కంపమునొందెను. దానికాతడిట్లు బదులుచెప్పెను. "తమ ఆజ్ఞననుసరించి నేనేనామెను గొనివచ్చితిని". "నేనెప్పుడీమెను గొనిరమ్మని నీతోచెప్పితిని? నీకేమి మతిపోయినదా? నేను బానిసునితో నొక యాయువుముగిసిన జీవిని గొనిరమ్మని చెప్పియుంటిని. నీవిట్లేల జేసితివి? తక్షణమామె నాభూలోకమునకు చేర్చివిడిచిరమ్ము. ఇప్పుడు జరుగబోవు సభాకార్యములు జక్కబెట్టక నీవిట్టి పెట్టెదపుపనిచేసెదవా?" యనియాతడు విశ్వజ్ఞుడాయెను. ఈవిషయము తనయజమానికి తెలిసిన యేమిముప్పువాటిల్లునోయని భయమందెను. వీరలసంభాషణ వినుచున్న నేను "ఇట్టిమహానియములకుగూడ నవకతవకలున్నవే" యనుకొనుచుండ నాపరేత రాజద్వారముదాటెను. నన్నుగొనిపోయిన యాతడు నాదగ్గరకువచ్చి "నీవిచ్చట నెవరికిని గనపడకుండ దాగియుండుము. ఈదినము సర్వలోకాధిపతులసభయొకటి యిచ్చట జరుగనున్నది. దానికాహ్వానసంఘాధ్యక్షుడను నేనేగాన నేనచ్చటకేగవలసినదిగానున్నది. సభముగిసినవెంటనే నిన్నుగొని చనియెదను. ఈవిటపముక్రింద దాగికొమ్ము" అనెను. అంతట నేను "అయ్యా! ఇదియేలోకము? ఈలోకమునకధిపతియెవరు? ఈలోకమునకు యజ్ఞయాగాదిక్రతువులొనర్చినవారు గాని వచ్చుటకు వీలులేదని నుడివిన యాతడెవరు? దయయుంచి కొంచెము తెలుపు" డని యడిగితిని. అతడిట్లనెను "ఇదిదేవలోకము. దీనికధిపతి దేవేంద్రు" డని చెప్పెను. "అయ్యా! గొర్రెలను మేకలను కోసెడివారు గోవులు అశ్వములను నరకెడివారు, మనుష్యులతలలను చించిచెండాడెడివారందరును యీలోకమునకేనా వచ్చెడి" దని నేనంటిని. "అవును. నీవుచెప్పినపేరులు "అట్టిహత్యలకు" వచియింపగూడదు. అశ్వమేధమని, పశుమేధమని, బలియని, వచింపవలెను. అట్టివారు యీలోకమునందు దివ్యాంబరాభరణభూషితులై రంభాసంభోగమనుభవింతురనియెను" యాతడనియెను. "అయ్యా! ఇంకొకసందేహమున్నది. దానినిగూడ తీర్చిపొమ్మంటిని. "అదియేమో త్వరగాయడుగు" మనెను. "పురుషులవలె స్త్రీలుగూడ యుద్ధముజేయగలరు. గాంధారిం దలగువారు జ్ఞానములుగూడ జేసినట్లునిదర్శనము లున్నవి. ఇప్పుడు యజ్ఞములు పురుషులుగూడ వారిసహధర్మిణులతో కలసి చేయుచుందురు. కానవారుగూడ యాక్రతువుల యందు పాల్గొనుచున్నారు గదా? అట్టి యుద్ధమందుమరణించునారి పత్నులు (అనగా వీరపత్నులు, వీరవనితలు) క్రతువులొనర్చినవారుగూడ యీస్వర్గలోకమును బొందగలరు కాబోలు. ఇచ్చటివారికి రంభాసంభోగముతో నవసరములేదుగదా! వారికొరకింకనెవరిని నిర్మించియున్నారో తెలుపవలయు" ననియంటిని "వారికిగూడ మావంటి దివ్యపురుషులభింతు" రని యాతడనెను. ఆమాటవిని వంకనె నాకన్నులొక్కపరి గిరున దిరిగెను. "భూలోకమునందు స్వర్గముకొరకు తమజాతిని తామేనణచుకొను పాపముచాలక యీవీరవనితలను, వీరపురుషులను స్వర్గమునందు పరపురుష పరనారీకమను చండాలముగూడనా? అట్టిమనుష్యులను వంచించుటకుచేతగాని బాపనయ్యలు సోమిదేవమ్మ, సోమిదేవులయిన వయామ చాండాలము ననుభవించక తప్పనిసరియాయెనా? భూలోకమునందు పశుప్రవృత్తిని రూపుమాపుటకై నెన్నెన్నియో యత్నములు జరుగుచుండ స్వర్గము దానికి ప్రోత్సాహమొసగుచున్నదా? భరతఖండమునందుగల మానవమానినులకు పతివ్రతపత్నీవ్రతములవలె పెట్టనిభూషణములైనుండె మాదులోనీ? నులవారిచేనా రా! యనునట్లొవచ్చుచుండె భూలోకమువదలినంతనే ఇట్టిమహానియములు మహానియులాంధ్రుస్వర్గమునందుపశుప్రవృత్తినవలంబించుటకు పరస్త్రీగమన మొనర్చుటకున్న, ఇష్టపడుదురా? ఏమోయి! భగవంతుడా!" అనియొకత్రికాలమునివలె మిలితనేత్రనైతిని. ఇంతలో సవినయముగా నతడు నన్నుగాంచి "ఇక నేను వెళ్ళుచున్నాను. సెలవొసగు" మనెను. ఆసమయమున నేనుభూలోకమునందెంతవరూపిగానుంటినో అంతసురూపినిగా మారిపోతిని. ఇకనాతనికి సెలవొసగవలయునా. లేక యింతచిత్రశాసనముల కోలాహలమయిన దేవలోకమును వకపరిశాంతిముగా చూడరాకలయునని ఆలోచించుచుంటిని! దీనినెట్టి ఎరపన్నిన యాతడు తనవెంటనన్నుగొనిచనుము. అంతదీనాతిదీనములయిన దృష్టుల నాతనిపైబరపితిని. అదిగాంచి అతడిట్లనియెను. "విధిలేనిసమయము గానున్నది. నీవున్నచోటియుండుము, నీవిక ఇచ్చటనైన త్వరగా దాగికొ" మ్మనెను! మంచిదనినేను మెల్లగావచించితిని. "నీవున్న నిన్ను నావెంటరాగూడదా. ఈసభాకార్యములన్నియు ముగియునంతవరకు నాభవనమునందు సుఖముగానుండవచ్చును. నేనుకూడా నీచుడనుగాను నేనుదేవేంద్రునికి ముఖ్యుడను, భూలోకమునుండివచ్చిన సౌందర్యస్త్రీ లింద్రునిముందైన గాంచుటకిష్టపడరు. అట్టివారికి ఎన్నియోవిమానయానములతో నచ్చుబల్క ఈలోకమందు ఎట్టిపాపములొనర్చినను శాపము వారినిచెందదు. పరపురుష సంగమమునసైన పాతివ్రత్యము చెడకుండుటకు మాఇంద్రుడువరమిచ్చును అనివారికితెల్పి ఇంద్రునకుగూర్చుచుందును కావుననే నేరెండవఇంద్రుడుగా నుంటిని వైభవమునకు నాకిచట నేమిలోటు లేదని" అతడుకచించెను. "అయ్యో! ఇచ్చట జారత్వముచేసినను పాపములేనట్లు ఏదయినకృత్యములయందు పరిణామములున్నవా" అనియడిగితిని. ఇటిదిమేమి చెప్పుటకు నాకు అవకాశము లేదు. ఇదిదేవహాస్యము ఆయెను దేవరహస్యము అనగ ఇట్టివే గాబోలు అని నేనుయనుకొనుచు మొక్కబోయి దేవ్రడెను నయినట్లు సంతసించి యతడు వెంటరమ్మనినంతనె యాతని ననుసరించితిని. కలలో కొన్నిచిత్రములు వనమందు ఇంకనెన్ని చిత్రశాసనములగాంగలుగునో యనుకొనుచు వారిపాడవున ఇంద్రుని వైభవంపు వాటికలనేకములగాంచుచు యనేకద్వారముల గడచిపోవుచుంటిని. ఇంతలో సభాభవనముదరిసించెను. నన్నుగొనిపోయిన పురుషుడు సభాభవనమునకుతూర్పువ మణిమయశోభితంబగు దివ్యభవనంబున నొకదానిని నాకుచూపి, పక్కపట్టుపీతాంబరమును నాకొసగి, దానినిముసిగికొమ్మనియెను. అంత నేను దానినిఅందుకొని "భరతఖండమునగల స్త్రీలు వీరికలవక కున్నను, అచ్చటగల ముసుగికొనుట మొదలయిన దుర్గుణములు. ఈలోకమువరకుమావ్యాపించినవే! మావాసనకున్న దుర్వాసనవత్సరగా దూరమువరకు వ్యాపించి, అంటువ్యాధులనుబుట్టించి, సర్వనాశనమును చేయుచుండును. ఈగోషాస్త్రీలు మారుమూలలబడియుండుట. ఇచ్చటకూడా వదలలేదే!" అని అనుకొనుచు దానిని ముసిగికొంటిని. అంతఆతనిభవనమును సమీపించితిమి. అతడుఇట్లుసమీపించి సమీపించకమునుపే మెరుపుతీగలవంటినలుగురు స్త్రీలు "ఏమియుదలయని," ఎదుటప్రత్యక్షమైరి. వారిని సమీపించి అతడేమో వచియించెను. అంతవారు నేనుగాంచినవిధముగ విధేయతలుట్టిపడునట్లు యిటులనిరి. "సెబ్బాష్! రమ్యమైయాభవనమునందు నీకింతయేనయెటు మోజానిదుకొనవలసినపనియుండదు. మమ్ములను కూడామీ అక్కచెల్లెండ్రవలె భావించి మాతోసంతోషముగ కాలముగడుపవచ్చును." అనుచు గర్భమునచలించుచు నాకరమును గ్రహించి లోపలికి గొనిచనిరి. ఇంకనాయిట్లగలవస్తువయము లనుభవసౌందర్యములనువర్ణించుటకు నాకలవిగాకవదలివేయుచున్నాను. ఆసుందరవనలన్నట్లుగొనిచని అంతఃపురమునందొక హంసతూలికాతల్పమునందు గూర్చుండజేసిరి. బంగారుకలశములతో వింతవింతలగు పానీయములను వివిధములగు మాంసఖాద్యములను నాయెదుటనుంచి, నన్ను తినుటకుబలాత్కరించిరి, లోకాభిరామాయణములనంచత్కారిఫక్కిని నాకుతెల్పుచు నావగలాడులాచాటుచు నిలబడియుండిరి. ఇక నాస్థితిఎట్లుండెనో చూడుడు. "సభలగాంచుటకు సంభ్రమపడి తెచ్చెగానినెమ్మదవయెరని నేనే తగులుకొంటినని తెలిసికొంటిని! సర్వేశ్వరా! కోయుకూరలు నహోతినుట పాపమనుకొను నేను. మాంసాద్యముల ఆ సారయములను త్రాగవలయునా? వదలవలయునా? ఆనమన్న వాహారమందుమరా. వెనుకబోయిన నుయ్యి ముందుబోయిన గొయ్యి అయె! నాగతి. ఇక నేమిగతి పరమేశ్వరా! యీదేవతలను దేవలోకమునకు పూజ్యశబ్దము. వశించినదా! ఇట్టి నిర్భాగ్యులే దేవతలనుటవలననే! తివాభాగ్యము చేతులతూగెడి భరతపుత్రులనుగాంచి ఓర్వజాలక అధముపక్షమువారు అనుసెలలకయిన యీతూరివాంసాళలగునట్లు ఎన్నియో యుక్తుల కల్పించి, పవిత్రములగు ఉపనిషత్తుల యర్థమును తారుమారుగావించినారి" యనుకొనుచుండగనే నాముఖముపయిబడిన సూర్యకిరణముల వేడిమికమేల్కొంటిని. అట్లుమేల్కొని ఆస్వప్నమునుగురించి ఆదినమంతయు నట్లు దలపోయుచుంటిని. "దేవుడను వాక్యము పూజనీయుడని అర్థము నిచ్చుచున్నది! దేవేంద్రుడన పూజనీయులలో శ్రేష్ఠతముడనియర్థమున్నది. అట్టిపవిత్రతముడగు దేవేంద్రునకన్ని వైభవములేల! యీతాంబూలమునేల! ఆ నాట్యరంగవేల! తినతిపోషుపదే నిర్ణయము నుగలచేపునాడా బ్రతికిన పురుషులకనసాంగవలయునన్న అయింద్రుడే హంసప్రోత్సాహమొసగుచున్నాడా! పైలోకమునగలదేవతల అపశ్రుపభావమువలన మనకు సద్భావములుదయించుచుండ, భూలోకమునగల పిశాచపతులవలన వర్ణాశ్రమధర్మముల చక్కగానినుచుండె తలకొక్కమతమును తగాదాలులేక "నీకంటెనే వేదవాక్యముల చదివినెవ్వుగొప్ప? నేనుగొంచెము!" అనుభావములేక సర్వసమత్వమును సంక్షోభమును విలయమునను జేయుచుండె ... సర్వప్రాణిదయను కోరినసందేశమును వెనువెంట ఈసుఖముగ అందరికి తెలిపి మనమేకాంత చేసికొను.



[illegible]

ఆ మా శాస్త్రిగారు

[illegible]
తిరుపు కృపామతి బిడ్డలట్టుగా
వరయు విఠాంధ్రపభూత్తముడయ్యె
కృపకరుణల శిష్యపావులా
[illegible] కైతులు ముదంబువహింప
[illegible]
కరణము పొట్టబోసుకొను ఖ
ర్చులు తప్పాసె తప్పవెప్పుడుకా.

చ. ఇరత్నగ మాసపోతిముల నే
[illegible] భక్తినూన్నతా
[illegible]
[illegible]
కరణము పొట్టబోసుకొను ఖ
ర్చులు తప్పాసె తప్పవెప్పుడుకా.

చ. సరస [illegible]
[illegible]
[illegible]
కరణము పొట్టబోసుకొను ఖ
ర్చులు తప్పాసె తప్పవెప్పుడుకా.

చ. [illegible]
[illegible]
కరణము పొట్టబోసుకొను ఖ
ర్చులు తప్పాసె తప్పవెప్పుడుకా.

చ. [illegible]
[illegible]
కరణము పొట్టబోసుకొను ఖ
ర్చులు తప్పాసె తప్పవెప్పుడుకా.

రాజేశ్వరా!

(ఎల్. వి. కృష్ణారావుగారు)

తే.గీ. [illegible]
[illegible]

తే.గీ. [illegible]
[illegible]

తే.గీ. [illegible]
[illegible]

మ. [illegible]
[illegible]

సీ. [illegible]
[illegible]

[illegible]
[illegible]
పెద కాన్ప యయిరిల పిం ఐదున్న

సీ. [illegible]
బ్రతికియుండిన [illegible]
[illegible]
స్వర్గము [illegible]
[illegible] ..వ. రాజ!''

తే.గీ. పండుగదినంబులందు, [illegible]
[illegible]
[illegible]
బ్రతికియుంటివి జీవచ్ఛవంబుగ నిది,

(..[illegible])

విద్యాధనము

పంచరత్నములు

([illegible])

[illegible]

సీ. [illegible]

సీ. [illegible]

చ. [illegible]

సీ. [illegible]

హాస్యోక్తులు

[illegible]

జిల్లాల వార్తలు

తుపాకితో బాలుని ఆట

[illegible] పురము [illegible] తుపాకితో [illegible] గోలిబుపింపి [illegible]. ఒకపిల్ల [illegible] పోలీసులు విచారణచేయుచున్నారని తెలియుచున్నది.

మిరప వరుగులో మంటిగడ్డలు

సాహుకారుల మోసము

[illegible]

[illegible]

గుల్బర్గా ఉర్సు

[illegible]

శంకరంపేట గ్రామము హీనస్థితి

(ఒక విలేఖరి)

[illegible]

టప్పా [illegible]

[illegible]

లాలు మునిసిపాలిటీవారు పంపుచున్నారు టప్పా మోటర్ నుండి వచ్చుచున్నది మోటర్ టైం ఒంటిగంటకుకాని మోటర్ టైంప్రకారమురాదు మునిషీసాహెబ ౪ గంటలవరకు టప్పాఖానాపనిచేసుకొని తర్వాత ఉత్తరాలుపంచును ఖుతూతురసాను ఉన్నపుడుమాత్ర టప్పారాగానే ముట్టుచుండెడివి యీటప్పాఖానా ఒకసంవత్సరమునుంచి రాలేమహమ్మదు సిరాజుద్దీన్ మునిషీపనిచేయుచున్నారు యీ మునిషీకి తెనుగు మరాటీ ఉర్దూచదువుటవచ్చును మునిషీకి వుండెటందుకు సర్కారీయిల్లులేదు. సంవత్సరమునుండి ఒక యిల్లుదొరికినదికాని అందులోవుండెటందుకు జాగలేదు. వేరే యిల్లు కిరాయకుతీసికొనివున్నాడు. యీటప్పాఖానా బ్రాంచి దర్జామార్పు కాగలదని వింటువున్నాము, ఇది సాహుకారిబస్తి అయినందున భీమా ఎగయిరా చేసుటానికి చాలకష్ట మగుచున్నది. వేరే టప్పాఖానా దగ్గరలేదు. ౧౦ మైళ్ళదూరములోవున్న జోగిపేటకు పోవలసివచ్చును. యీటప్పాఖానానుంచి సుమారు ౩౦ గ్రామములకు టప్పాపోవును. యీటప్పాఖానా లేనట్టయితే ప్రజలకు చాల శ్రమకాగలదు. ఈటప్పాఖానా యిదేప్రకారముగా అవ్వలుదర్జా కావించేగా వుంచుట మంచిది. దీనికి క్రొత్తయిల్లు అవసరము ఇక్కడికి రారోజులక్రిందట రా॥ కంబాప్రసాదు మోతెమీయలి తాలీమాతుగారువచ్చి పాఠశాలపిల్లల పరీక్ష తీసుకొనిపోయినారు. పాఠశాలకు పూర్వముండినయిల్లు సర్కారిది కూలిపోయినది; ఇప్పుడుండుయిల్లు సంస్థానంగారిది కిరాయయిల్లు. బడికికూడ యిల్లుకావలసియున్నది.

గ్రామ పారిశుధ్యత

సఫాయికొరకు సంస్థానమునుంచి ఒక్కదారోగా ముగ్గురుమనుష్యులు పనిచేయుచున్నారు. కాని యింతగ్రామమునకు వీరిద్దరు సరిపోరు. రోడ్డువెంబ కట్టినకాల్వలులేవు. రోడ్డు మీద మొరము పోయలేదు. వానకాలంలో రోడ్డుమీద నీరుపారి అరగజంలోతున యెక్కువ బురదఆగునుండును. యెన్నోబండ్లు బోర్లపడుచున్నను. ఊరిలోనే యెన్నియో మురికిగుంటలున్నవి.

సనాతనుల ప్రచారములు

మ.రా.రా.శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి:-

ఖమ్మముమెట్టులో జరిగిన తృతీయాంధ్రమహాసభ దాటవలసివచ్చిన విఘ్నములు సనాతనులలో కలవరముగలిగించినట్లున్నది. సనాతన పక్షమంతరపున ఇమ్మడు తాలూకాలోను అచట్టుండు తాలూకాలలోను ఉమామహేశ్వరశాస్త్రి మొదలగువారు సభలుచేసి అస్పృశ్యత ఉంచవలసినదేయనియు, అస్పృశ్యులనబడువారు యెల్లప్పటికిని అంటరానివారేయనియు ప్రచారముచేయుచున్నారు. అంతేగాక అస్పృశ్యతసందర్భమున లేచిన సనాతనత్వమును సహాయముగా గోవిరజస్వలానంతర వివాహముకూడను. ఆమని త్యాదులగునితరవిషయములనుకూడ ప్రచారము జేయుచున్నారు.

సనాతనపండితులు ప్రచారముచేయు స్థలములలో సంస్కర్తలు లేకపోలేదు. సనాతనపండితులు చెప్పినవిషయములను సంస్కర్తలు ఖండించుటకు యత్నించకపోవుటలేదు.

ఈఖండన మండన లుకరిగినను విస్పష్టపాత మార్గమున జరుగుచో ప్రజలలో సాంఘిక సమస్యల విషయమున మంచి ప్రబోధము జరుగగలదు. ఉభయపక్షవాదములను విని ఆలోచించుకొని సరియైనమార్గమేదో నిర్ణయించుకొనుటకు ప్రజలు సమర్థులే. కాబట్టి సత్యమేజయించునని తెలిసినవారు లేనిపోని ఆందోళన జెందవలసిన పనిలేదు.

సంస్కర్తలు తాముపన్నిన ధర్మపక్షమునుబట్టి. సనాతనులును ఆదేవిధమున తమదే ధర్మపక్షమని వాదించుచున్నప్పుడు ఒకరినొకరు దూషించుటతో కాలముగడుపక పరస్పరశాంతితో వాదోపవాదముల నన్నిటిని నిష్పక్షపాతభావముతో చర్చించి నిజముగా న్యాయమైనమార్గమును అవలంబించుట గౌరవమైనది. సనాతనోద్యమ చెవియొగ్గకలయునేగాని సంస్కర్తలు తమయభిప్రాయములను స్పష్టముగా సహేతుకముగా చర్చించి సమస్యకు విగించుటకు వెనుకాడరు. సంస్కర్తలు సనాతనుల వాదమును శ్రద్ధతో వినుటకు అంగీకరింపనివారేనా సమ్మతము. అయితేయిప్పటిను పరస్పరము కలిసిచర్చించు కొనుటకు వారి కేవలమొక ప్రవర ణముగనైనవైను. లేనిచో సరసు వాదములో ఒకమొండిపట్టు వారు వాకర్ప్రమాణము కానందున మాట వచ్చును.

సనాతనులు శాస్త్రములలో అస్పృశ్యతయున్నదని చూపెదరు. అస్పృశ్యత ఉన్నదియుకాదని యింతా శాస్త్రములు చెల్లు తేడాలను చూపి యొకపక్షము వాదించును. ఇందులో యేది నిజమని తెలిసికొనగా ఆలోచించుటకు మంచిమార్గప్రమాణమును యిరుపక్షములవారును అంగీకరించుట ముఖ్యము.

సనాతనులు నిజముగా సత్యమేదో ఆమార్గమునే అంగీకరించుట ధర్మమని ఒప్పుకొనుచో, వారికొక పట్టిన కుంటేటి

కిమూలేకాళ్లని మొండివాదమును బూనక ఇతరపక్షము లెన్నిగలవో అందరివాదములనువిని నిజముయేదని తేలునో దానినంగీకరించుటకు సంసిద్ధులుకావలెను అట్లుగాక సనాతనులుతాము పట్టినదేపట్టని హేతువాయ బద్ధులుకానిచో ఉదయ వారిస్థితి పరిహాసాస్పదము కావచ్చును

పిశాచితో పాటు ప్రాణాలగూడ వదలించుట

పిశాచవిశ్వాస ఫలము

మహమ్మదీయయువతిపై ఫకీరుగారి సమ్మెటపోటులు

(ఒకవిలేఖరి)

జోగిపేట, ౨-౧-౪౪

వారముదినములక్రితము పెద్దారెడ్డిస్వాటకాపురస్థుడగు గురనంజానలయను మహమ్మదీయునిభార్యకు భూతావేశముకలిగినదనిసంగియను, గానమునకు మాంత్రికుడగు బిస్మిల్లా సాహెబుగారియొద్దకువెళ్ళిరి ఆయువతికి ౩౦ సంవత్సరముల ప్రాయము పైత్యమో లేకచిత్తవిభ్రమమోకాని కడుపునొప్పియుబాధవలనవిభ్రాంతిమాటలనరిచెడిదట. ఆమాంత్రికుడు తనవలనసాధ్యముగాదనిచెప్పగా గ్రామములందరేకమైయి భూతముతమ్మగ్రామస్థులను పీడించునదనుకారణమున గ్రామబహిప్రదేశమునకొకింతదూరమందుంచు పశువులకొట్టమున వ్యాధిగ్రస్తురాలితో నుండుమనిరి. అంతపరిమ్మమున నేర్గో దువాసఫ్యుడను యొకపకీరుసాహెబు తప్పత్రాగి యీభూతమునువదలించెదనని అందరవవలెలకంపి తనచేతినుండుయినుపచిమ్మటతో శిరోపరిభాగమునవ హృదయమునవ తనయిష్టమున్నట్లుతాడించెను. కొంతసేపామెబాధనుతాళకయరచినది. పిశాచియాక్రందనములనుకొనిరి. చిట్టచివరకామెగువయుసువులు యాకసముజేరెను. మాంత్రికుడు పలాయనమంత్రము చ్చరించుకొనదలచుకొని అన్నీ విగతాసయైనందున ఫకీరును విరచికట్టివేసిరి. పోలీసుసంచెనామాయనంతరం పోస్టుమార్టం [శవపరీక్ష] నిమిత్తమిచటకుగొనివచ్చినారు. ఏందితుడు రిమాండునజెయిలునందున్నాడు. స్త్రీకిఅంత్యసంస్కారముజరిగెను.

మహారాజా బహదర్ గారిదౌరా

చాకూరు

మ.ఘ.వ. నిజాంప్రభుత్వప్రధానామాత్యులగు హిజ్ యెక్సలెన్సీ మహారాజా సర్ కృష్ణప్రసాద్ బహద్దర్ గారు ౩౦ యిస్ఫందారునాడు వుద్గీరునుంచివెళ్లి ౧ ఘర్వర్డి ఉదయము చాకూరుకు చేరిరి. ప్లాటుఫారంపై జనసమూహము నిండియుండెను చాకూరుచిన్నగ్రామమైనను ౭౦౦౦ మందిజనసంఖ్యగలదై యున్నది. ఒకగుట్టపై హజరత్ బాబాసా॥ సమాధికలదు సమాధికడకు హిందూ ముసల్మానులువచ్చి మొక్కులుచెల్లించు చుండుటవలనక ఈసమాధివెంకువందల సంవత్సరములకు పూర్వముకట్టేదని హిందువులును, ముసల్మానులునునమ్ముచుందురు; చాకూరు అహమద్ పూరుతాలూకాలోనిగ్రామము. ఇక్కడపోలీసుస్టేషన్. ప్రైమరీసర్కారీ పాఠశాలటప్పాఖానా కలవు, మిగత.ప్రభుత్వ కార్యాలయములు అహమద్పూరులో నుండును. ప్రధానామాత్యులవారి ఆగమనమునకొరకైచక్కగా శృంగారపడియుండెను. శ్రీవారు పాఠశాలమగస్థయీలు దేవాలయములనుగుట్టపై సమాధిదర్శించిరి. హజరత్ బాబాసా॥గారి జియారతుచేయించిరి. తాము వెళ్లుటకు మొదలుఅహమద్పూర్, ఉదగీర్ పెద్ద ఉద్యోగస్థులను బహుమతులను సమర్పించిరి. బహుమతొసగినవారి వివరములక్రింద నుదహరింపబడినవి.

౧. మౌల్వీమిర్జా మహమ్మద్ బేగుసా. ఉదగీర్ తాలూకాను, (౨) ఉదగీరురక్షకశాఖ మొహతెమీంగారగు షంషాద్ హుసేన్ గారు. (౩) విద్యాశాఖ సదర్ మోహతెమీం గారగు మౌల్వీమహమ్మద్ హుసేన్ సా.గారు [౪] మౌల్వీమోయినొద్దీన్ సా. మొహతెమీంగారు [౫] అహమద్పూరు న్యాయాధిపతులగు మౌల్వీరజాఖాన్ సా. బి.ఏ. యల్.యల్.బి.గారు. [౬] మౌల్వీమసఫాలీసా. సహాశిల్దారుగారు [౭] మౌల్వీఅబ్దుల్ లతీఫ్ సా. పేష్కారు గారు.

లాతూరు

ఘర్వర్డినాడు శ్రీవారు చాకూరునుంచి లాతూరుమోటారుపయి ప్రయాణము గావించిరి. లాతూరుయొక్క జనసంఖ్యబీదరుకన్న యెక్కువనుని తెలియుచున్నది లాతూరు జనసంఖ్య ౨౨ వేలజనముకన్న యెక్కువనిలాతుర్, అక్కడ దుకాణములుగలవు పత్తిలు పత్తికఫ్ఫమునుకూడాగలవు ౧౫ గిర్నీలుకలవు గిర్నీలలో వేలమంది కూలివాండ్లు పనిచేయుచున్నారు యిక్కడిపైసూర్కాలును, ప్రభుత్వకార్యాలయములకు మిక్కిలిచక్కని సౌధములు కట్టించియున్నారు. ఇక్కడినీళ్లయంత్రము ఏర్పాటుగావించినారు నీళ్లతొట్టిలో ౫ గ్యాలన్లనీళ్లున్నవని తెలియుచున్నది లాతూరుపురజనులకు ౧౦ గ్యాలన్లనీళ్లైతే సరిపడగలవని తెలియుచున్నది ౧౫ వేలరూపాయిలు ఖర్చుచేసి ఒకధర్మశాలను కట్టించుచున్నారు. శ్రీవారికై లాతూరులో మంచియేర్పాటులతో అలంకరింపబడినది. యస్.యన్.రెడ్డిగారు పోలీసుఅధికారిగానుండి శ్రీవారికి చక్కనియేర్పాటులు గావించిరి.

శ్రీవారుయస్.యన్.రెడ్డిగారిస్వాగతముగైకొని వీరియం త్రాగారమునకువెళ్లిరి. నీళ్లయంత్ర కార్యదర్శిగారగు మౌల్వీ ఆహమదుమియాఖాన్ సా॥గారు స్వాగతమొసగిరి. మౌల్వీఅలీ అజ్గర్ సా॥బెల్ గ్రామీణవ్వల్ తాలుకుదారుగారు స్వాగతముగావించిరి తదుపరి అవులమేపుస్థలములను దర్శించిరి. పురజనులు అవులమేపుటకు మరికొంతస్థలముకావలెనని కోరగావారిని సమాధానపర్చిరి. అనంతరము సర్కారీ దఫ్తరములు, హైస్కూల్ పాఠశాలదర్శించిరి పాఠశాలలో మిక్కిలిచక్కనిచిత్రములు, మరియుపతాకములు రంగుగలవి. పాఠశాలమధ్యభాగములో మహోన్నతవహించిన నిజాంగారి ఫోటోపటముఉండెను. శ్రీవారిపై కొన్నిగీతములు పిల్లలుపాడిరి సదర్ మొహతెమీంసా॥గారు స్వాగతగీతము వినిపించిరి. శ్రీకృష్ణప్రసాదు బహద్దరుగారు పిల్లలకును, బాలభటయోధులకొరకును రెండువందలరూప్యములనిచ్చిరి. అనంతరములో కల్ఘందు బంగళాకువెళ్లిరి. అక్కడ శ్రీవారివిందుకొరకై గొప్ప ఉద్యోగులు న్యాయవాదులు జాగీరుదారులు సాహుకారులు అందరుచేరి శ్రీవారికిపుష్పహారములువేసిరి. విందుముగిసినతరువాత చాకూరునుండి పర్లికిపోయిరని తెలియుచున్నది.

స్థానిక వార్తలు

కీ॥ శే॥ పింగిళిజనార్దనరెడ్డి స్మారకసభ

కీ॥ శే॥ పింగిళిజనార్దనరెడ్డిగారి షష్ఠిమాంవత్సరిక స్మారకసభ ౧౯౩౫ జనవరి ౩౧వ తేది గురువారమునాడు సాయంకాలము ౫౺ గంటలకు రెడ్డిహాస్టలులో రాజాబహద్దర్ పండితగిరిరావుగారి అధ్యక్షతక్రింద జరిగెను. రాజాబహదర్ వెంకటరామారెడ్డి, రావుబహదర్ యస్. వెంకటరెడ్డి, గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాలు యస్ యం అజా, పింగిళి వెంకట్రామారెడ్డి, పింగిళి కోదండరామారెడ్డి, మాడపాటి హనుమంతరావు, ఆర్. యస్. నాయకుగారు, సభకలంకరించినవారిలో ముఖ్యులు. వేదికపై సన్నిధస్థలమున జనార్దనరెడ్డిగారి ఫోటోపూలచే అలంకరింపబడియుండెను. అధ్యక్షులు పింగిళిజనార్దనరెడ్డిగారు విద్యార్థులందరికిని ఆదర్శప్రాయులనియు, అట్టి ఆదర్శప్రాయునిసాంవత్సరికము ఆదర్శమగువిధముగ పింగిళివెంకట్రామారెడ్డిగారిచే జరుపబడెననియు, సంఘమునకు ఉపయోగమగురీతిని జరుపవలెనదే శ్రాద్ధము సరిగా జరుపబడినదగునని యు ప్రారంభోపన్యాసములో చెప్పిరి. తర్వాత మెమోరియల్ ఫండుయొక్క కార్యదర్శియగు శ్రీయుత ప్రతాపరెడ్డిగారు సాంవత్సరిక కార్యనివేదనుచదివి పోటీపరీక్షలలో గెలిచినవారికి బహుమతులను పంచిపెట్టవలసినదనికోరిరి. బహుమతులు పంచబడినపిమ్మట ఆర్. యస్. నాయుడుగారు కీర్తిశేషుల గుణగణములను ప్రశంసించి రెడ్డియువకులను వారియాదర్శమును ననుసరింపగోరిరి.

అధ్యక్షులవారు సభకుపసంహారింపుమ విద్యార్థులను జనార్దనరెడ్డిగారి యోగ్యతను అనుసరించుగ అభివృద్ధిసాధించుటకు కోరిరి. రావుబహదరు యస్. వెంకటరెడ్డిగారు అధ్యక్షునకు కృతజ్ఞతావందనముల నర్పించి తర్వాత సభముగిసెను.

కార్యదర్శి నివేదిక

నివేదిక సంవత్సరములో వివిధభారతీయ విశ్వవిద్యాలయములలో చదువుచుండు విద్యార్థులకు ముగ్గురకే స్కాలర్షిప్పులీయబడినవి. రాబోవుసంవత్సరము మరిరెండుస్కాలర్షిప్పులనిచ్చుటకు పీనువర కమిటీవారాలోచించుచున్నారు. స్కాలర్షిప్పులను సొమ్ముగా వడ్డీ చెల్లించ నవసరములేదు కానివారుద్యోగముల చేరి సంపాదించుటకు ప్రారంభించినతర్వాత చిన్నచిన్న వాయిదాలగా అసలుమాత్రము తీర్చివేయవలసియుండును నివేదనవత్సరములో ఆదాయము రూ ౨౨౦౪-

[illegible] రూ. [illegible] పంపబడినవి [illegible] యున్నది ౫౦౦౦౦ లు.

[illegible] రాజా [illegible] దేశముఖు గారు కమిటీయిచ్చి నందులో మూడు భాగములుగలవు. ఒకటి రూ ౫౦౦౦౦లు [illegible] విద్యార్థుల కు వినియోగించ బడుచున్నది. రెండవది ౫౦౦౦ ప్రతిజనవరి ౩౧ వ తేదినాడు బీదలభోజన వ్యయముల కై యుపయోగింపబడును. మూడవది ౨౦౦౦ లు దీనిపైవడ్డీ పోటీపందెములలో గెలిచినవారికి బహుమ తుల కై వినియోగించబడును. మిగులు రూ ౧౦౦౦లు [illegible] వినియోగింపబడును.

జిల్లాలలో విమానముస్టేషనులు

హైదరాబాదు విమానసంఘ ప్రయత్నము

మ. ఘ. వ. నిజాంప్రభుత్వముయొక్క విమానసంఘ మువారు రాష్ట్రములో అన్నిముఖ్య ప్రదేశములలో విమాన ములనిలుచుటకు ప్రదేశములను సరిచేసి యేర్పాటుచేయు విష యమై ఆలోచించుచున్నట్లు రూఢిగా తెలియుచున్నది. ఇట్లు నిజాం [illegible], జిల్లాలోనా మొదలగు మాదిరిగినచోట్లను చూసివచ్చు వారికిసౌకర్యములను కల్పించుటయే యీయేర్పాటుల ఉద్దేశ్య ము. త్వరలో విమాన ప్రయాణ ప్రశ్నల్ని ఒకటిరెండేర్పడబడెగ [illegible]. దానికై విమానములను కొనవలసియుండును. ఈకొను గోలువిషయమై తాత్కాలికంపెనీవారితోను యిండియాప్రభుత్వ మువారి విమానప్రయాణశాఖయొక్క డైరెక్టరుతోను విచా రించికొనుటకై మనప్రభుత్వమువారు ఒకశాఖనుయేర్పరచి నారు. ఈశాఖ విమానప్రయాణ సంఘములో సైనికశాఖా కార్యదర్శియగు నవాబ్ సమద్ యార్ జంగ్ బహదరుగారి కార్యాలయమునకు చేర్పబడినది. మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారు యీరాష్ట్రీయులకు విమానముదోపుట చేర్పుటకై విమానప్రయాణ క్లబ్బును స్థాపింతురు. పైలట్ యి న్స్పెక్టరును (నడుపుట నేర్పువానిని) ఒకనిని, గ్రౌండుయిం జనీరునుఒకనిని యేర్పాటుచేయుటకు ఆలోచించుచున్నారు. బేగంపేటలో జాగీర్దారుల కాలేజి వెనుకభాగమందలి భూ మినిసమముజేసి విమానములుదిగుటకు తగినదానినిగజేయుటకు రూ ౫౦౦౦౦ లు ఖర్చుపట్టునని అంచనా వేయబడినది. ఆమొ త్తము మంజూరు చేయబడినది. కొనదలచినచోటు ౫౦ యెక రములుండును. అయితేకొనుటయో కొనిక పోవుటయో యిం కనునిర్ధారింపబడలేదు కొన్నిభూములు మాల్గుజారీశాఖచే దినవనియు, కొన్ని నవాబ్ సర్ [illegible] బహదర్ గారివనియు తెలియుచున్నది.

ఆదిహిందువుల నాయకులపై దావా

(విలేఖరి)

౧-౫-౧౩౪౪ ఆదివారమురోజున యిదివరకు జరుగుచు న్న శ్రీయుత సంపతిరావు జరాము వారి తీర్పునుండి. తుమ్మల అ త్మకు [illegible] ప్రవేశపెట్టగా మాలులింగు వేరకదాసు, యం. వి. రాజాబతరపునుండి శ్రీమాన్ శ్రీకిష్టాచారిస్తగారు మకదరా జంభేసిరి. మందు రాజరాముగారితరపునుండి మిగత యిద్దరు సాక్ష్యులను (బాలలింగము—బస్వయ్యగార్లను) ౨-౬-౧౩౪౪ ఆదివారము పేషుచేయుటకు అలీదవాబు న వాబు సర్ దాయజంగ్ బహదుర్ గారు రాజరామునకు సెలవు యిచ్చినారు.

జిల్లారక్షక శాఖవారి ఆటపందెములు

యువరాణిగారు బహుమతుల బంచుట

౪ ఖద్దాద్ ౧౩౪౪ ఫ:—

ఫతేమైదానములో మొదటిసారి జిల్లారక్షకశాఖవారి పోట్లపందెంగెను. ఆనాడు సగమురోజు సెలవు యియ్యబడిన ది. మైదానమున ౩ గంటలకు జే. యి. ఆరంస్ట్రాంగ్ గారు వ చ్చిరి. జిల్లారక్షకశాఖవారిచేరువున పలువిధములగు ఏర్పాటు లు గావించబడియుండెను. బ్యాండుమ్ వాయిద్యారుయూడా నుం డెను. నగరరక్షకశాఖవారికిని మరియు సైన్యదళముననును మరియు గొప్పఉద్యోగస్థులకును ఆసనములు ఏర్పాటుగావిం చబడెను. ౪ గం. ౧౫ ని లకు అవరబుల్ మిస్టర్ డి. జి. మె కంజి, రెసిడెంట్ బహాదర్ గారు మైదానమునకువచ్చిరి. జిల్లా రక్షకశాఖాధిపతులవారి స్వాగతమొసంగిరి. అనంతరము శ్రీ యుత నవాబ్ ఖుస్రుల్ జాహ బహద్దూరుగారువచ్చిరి. వారికిని

౪ గంటల ౧౫ నిమిషములకు మేజర్ ఆరబర్ జా [illegible] వారు వచ్చిరి. వారు [illegible] ఆ శకుంతలగారికి ఎదుర్కొనిరి. విచ్చేశిరి. పిమ్మట యువరాజావారు యువరాణిగారివారు యువరాణీవారితోకలిసి విచ్చేశిరి. వి భయులకు స్వాగతమునిచ్చుచు, బ్యాండు వా యించిరి. గొప్ప వారందరులేచి గౌరవమును ఇచ్చిరి. అనంతరము వారుఉభయులు సుఖాసీనులైరి. కొంతసేపు సర్దార్ ఫజలెఅహమద్ ఖాన్ సాహెబ్ గారు తమ ప్రదర్శనముచే ప్రేక్షకులు సంతసింపజేసిరి. పిమ్మట నగరరక్షకశాఖవారికిని జిల్లారక్షకశాఖవారికిని త్రా డుగుంజుపందెము జరిగెను. పిమ్మట యువరాజులో జిల్లావారు గెలిచిరి అనంతరము శ్రీవారిపయి గేయం గీతములబాడిరి. గొప్పవారం దరు చప్పట్లుగొట్టిరి. ప్రేక్షకులుసంతసించిరి. శ్రీయుత రాణి గారు మహలుబాలికల గ్రౌండునుంచిడిగి క్రిందికివచ్చిరి. ౫౪ గంటలకు గెలిచినప్రముఖులకు బహుమానములిచ్చిరి. ఇప్పుడు సమయమున శ్రీయుతరాజాగారు, రెశిడెంట్ బహద్దురుగారు; న వాబు బహాదర్ జా బహాద్దురుగారు, నవాబుఖుసరత్ నవాజ జంగ్ బహాద్దురు కర్నల్ [illegible] గారు ఉండిరి.

బహుమానానంతరము ౬-గం. ౧౦ని.లకు శ్రీయువరా జాగారును, యువరాణిగారును మందిరోన్ముఖులైరి. జిల్లారక్ష కశాఖవారుగావించిన ఇక్కడిఏర్పాటులు చాలతృప్తికరముగ నుండెనని పెద్దఉద్యోగులుపొగడిరి.

హిందు శ్మశానవాటిక

[వల్లపాగు చెరూళ్ల లాలుదర్వాజ]

అంతరంగిక సభ

౬-౫-౪౪ శుక్రవారముఉదయము ౧౧ గంటలకుదే వుజ రామచంద్రరావుగారి గృహమందు పంచాయత్ సభ జరుపబడెను. వివిధప్రాంతములనుండి కొందరుప్రముఖులు సు మారునుప్పదిమంది దయచేసియుండిరి.

ఇదివరకు హిందూస్మశానవాటికను, కాచిగూడెములో స్థాపించిన మూలపురుషులగు శ్రీయుత బొజ్జావరకింలుగారు సాపన మొదలు యింతవరకుజరుపబడుసౌకర్యములను పూసగు చ్చినట్లుగా తెల్పిరి.

స్థానికవాసులు తగినంతమంది లేరని. రాబోవు ౧౩-౫-౪౪ శుక్రవారమురోజున పగలు మూడుగంటల కు పులిజాలరంగయ్యగారి గృహమందు సదస్సున జరుపుటకు ఏర్పాటుచేసిరి. మరియు, వివిధప్రాంతముల ప్రముఖులను వారి వారిమహల్లాలో హిందుస్మశానవాటికదుస్థితి తెలియపరచుట కై రాబోవుసభకు అధికసంఖ్యాకులగా రావించుటకు నియ మించిరి. తాత్కాలిక కార్యభారము నెరవేర్చుటకు శ్రీయుత సిద్ధంస్వామిని నియమించిరి.

ఇట్లు

(స్థానికనివాసి)

గోల్డుకప్ టోర్నమెంటు ఫైనల్

వై. యం. సి. ఏ. మరియు నగరరక్షక శాఖవారి పమ్మధియుల పోటీ తే॥ ౬ షర్ వర్దీ ౧౩౪౪ నాడు ఏర్పరచి యుండిరి. అప్పుడుకొన్ని కారణములవల్ల ఆతేదిమార్చి తే॥౧౫ షర్వర్దీ నాడు ఏర్పాటుగావించినారని తెలియుచున్నది.

హైదరాబాదుకు మరియొకయూరోపియాధికారి

ఖజానాఅసిస్టెంటు మహతెమిూంలుగుమిస్టర్ అఫ్తాబ్ అలీగారి స్థానమున ఒకయూరోపియనును ఏర్పాటుచేయబడునని వదంతిగానున్నది.

త్యాగరాజ మహోత్సవము

శ్రీ త్యాగరాజ మహోత్సవ సంఘ కార్యదర్శియగు శ్రీయుత యం. సుందరంగారు ౧౩౪౪ వ సంవత్సరము జన వరినెలలో కాచిగూడెములో తుల్జాభవనమునందు జరిగినశ్రీ త్యాగరాజ మహోత్సవ కార్యక్రమ వివరమును నివేదించి యీసంవత్సరము యీఉత్సవము మార్చిలో జరుపుటకు నిశ్చ యించబడినట్లు తెలుపుచున్నారు. ఉత్సవము యీసారికూడ తుల్జాభవనములోనే జరుగును. ఈఉత్సవములో సంగీతపాటు కచ్చేరీలకు ఆంధ్ర, కర్నాటక, తమిళదేశములయందు ప్ర సిద్ధులగు గాయకులకు ఆహ్వానము అంపబడినవి.

„క్రిందటి సంవత్సరము సుమారు రూ ౧౫౦ లు ఖ ర్చుఅయినవి. ఈసంవత్సరము అధమపక్షము రూ ౧౫౦౦ లు అయినను కావలయును. గాయకులు మొదలైన త్యాగరాజ భక్తులకు బహుమానములనుకూడా యియ్యవలయునని ఉద్దేశ ము. కావున జనులందరును యీధనసహాయ్యము జయప్రద ముగా కొనసాగగలందులకై చందాలు యియ్యగలరని ప్రా ర్థించుచున్నాము.

„ఈసందర్భములో ఒకరోజున బీదలకు అన్నదానము చేయబడును. అందుచే ధర్మాత్ములు, భక్తులు, అందరును, బి య్యము, పప్పు, నెయ్యి మొదలైన సామగ్రినికూడా దయచే యుగలరని ప్రార్థించుచున్నాము." అని ౧౩౪౫ వ సంవత్సర పు కార్యనిర్వాహక సంఘసభ్యులు విన్నవించుచున్నారు.

కార్యనిర్వాహకసంఘములో యీక్రిందివారు ఆయా అధికారములగల్గియున్నారు:—

౧. దివాన్ బహదూర్ అరావముదు అయ్యంగారు, యమ్. బి. ఇ. బి. ఏ. బి. యల్ గారు

౨. కె. వెంకటరామయ్య, బి. ఏ, ఉపాధ్యక్షుడు

౩. యమ్, సుందరం, కార్యదర్శి

౪. ఎల్. నరసింహ అయ్యంగారు, బి. ఏ. బి. యల్ సభ్యుడు.

౫. వి. రంగాచార్ గారు, యమ్ ఏ. యల్. యల్ బి. సభ్యుడు

౬. కల్లూరి సూర్యనారాయణరావుగారు, బి. ఏ. బి. యల్. సభ్యుడు

౭. పబ్బరాజు సుబ్బారావుగారు, యమ్. ఏ. యల్. టి. కోశాధ్యక్షుడు.

మొఅజంజాహీ మార్కెటు దుకాణదారులు

నగరాభివృద్ధి శాఖాధ్యక్షులకు మహాజరు

౮ ఫిబ్రవరి ౧౯౩౫ సాలు:—

మొఅజంజాహీ మార్కెట్టుయొక్క దుకాణదారుల మహాజరు ఒకటి నగరాభివృద్ధి శాఖాధ్యక్షులగు మొఅజంజాహ బహద్దరుగారికి సమర్పింపబడినదని తెలియుచున్నది. ఏమనగా కేరిచోటునుండి మార్కెట్టుమళ్లిగెలలో చేరి అన్ని సామానులు అమర్చినవరకు మాకు భారాక్రాంతమైనది. మరియు ఖర్చులభరింపలేకుండా ఉన్నాము. ఈకరువుదినములో యీకిరాయి మిక్కిలియెక్కువగానున్నది. బెంగుళూరు మరియు యితరనగరములలో మార్కెట్టుదుకాణదారుల సౌకర్యముకొరకై దుకాణదారులవలననివని అరు నెలలకిరాయి వదలియున్నారు. కనుక మీరును మామొరాలకించి శ్రీవారిసన్నిధిలో మామహజరుమామన్ప్రవేశపెట్టి మాకొరకై కొన్ని నెలల కిరాయిమాఫీచేయించగలరు" అని మహజరునామా సారాంశము.

తాలూకాదారుపెండ్లికి నిజాంగారు దయచేయుట

నవాబు మంజూరుజంగు బహద్దరుగారి కొమార్తెను, ఉమ్రకొంపహాపేత సా॥గారి కొమారుడగు మౌల్వీ శిరాజల్ హక్ తాలూక్ దారుగారికి యిచ్చివివాహము బీబీవాడలో నభావురుయింటిలో గతబుధవారమునాడు జరిగెను. ఈమహోత్సవమునకు మహాఘనతవహించిన నిజాంప్రభువుగారును మహల్దక్కన్ రాణిగారును, వాలాషాన్ హాజరతుకరీమద్ బహద్దరుగారును, శ్రీయుతమ్రెషిహా వారు యువరాణిగారును సాయంకాలము ౭ గంటలకువచ్చియుండిరి, మహోత్సవానంతరము తిరిగివెళ్లిరని తెలియుచున్నది

మహారాజా బహదర్ గారి ఆగమనము

౭ ఫిబ్రవరి ౧౯౩౫ సాలు హైదరాబాదు హైకోర్టు యొక్క అప్పీ మహారాజా సర్ కృష్ణప్రసాదుబహాదరుగారు తేది౫ ఫిబ్రవరి ౧౯౩౫ నాడు హైదరాబాదుకుచేరిరని తెలియుచున్నది.

బాబెమాకూమతు కార్యదర్శియగు మహమ్మదుమొహదీ గారును పరివారముతోసహా శ్రీకృష్ణప్రసాదుగారివెంబడి వెళ్లియుండిరి. వారును తేది ౫ ఫిబ్రవరి ౧౯౩౫ సాలునాడు నగరముచేరిరని తెలియుచున్నది.

యువరాణిగారి పెద్దమ్మ ప్రయాణము

హైదరాబాదు ఫిబ్రవరి ౩౯౩౫ సాలు—

శ్రీయుత వాలాషాన్ నవాబు మెహరంజాబహద్దరుగారి పెత్తల్లి [illegible] ౯ ఫిబ్రవరి ౧౯౩౫ సాలునాడు బొంబాయినుండివారు కొత్తఖద్దరుయింటికి రాజమ్మను ఆశీర్వదించుటకుగాను మహాఘనతవహించిన నిజాంప్రభువుగారు సాయంకాలము వాంపల్లిస్టేషనుకు వచ్చియుండిరి. తర్వాత కొంతసేపటికి యువరాజుగారును వచ్చియుండిరి. సాయంత్రము ౭ గంటలకు అప్పటిలో బండి కదలిపోయెను.

రెసిడెంటు బహాదరుగారి ప్రయాణము

ఆనరబుల్ రెసిడెంటుబహాదరుగారు ౮ ఫిబ్రవరి ౧౯౩౫ సాలునాడు సికింద్రాబాదుస్టేషన్ నుండి ఢిల్లీకి వెళ్లుచున్నారని యు ౨౦ ఫిబ్రవరీ ౧౯౩౫ నాడు తిర్గి వచ్చెదరనియు తెలియుచున్నది.

ఆంధ్రసేవా 1935 డైయిరీ

వైడెరీ మాకార్యాలయ మలంకరించినది.

సుమారు 300 పుటల, జేబులో ఇముడు అందమైన ఆకృతిగల ఏడెంకొనెల స్పుటముగు క్యాలెండరు. కార్యనిర్ణయములు దానికెమనటనే. సర్వజనోపయుక్తమగు అనేక ప్రింగ్రంతరీతులు, క్యాలికో బైండు, మెమోకెండం పెన్సిలు, కొలది ప్రతులే మిగిలియున్నవి. వలయువారు ౫ అణాల తపాలు స్టాంపు లంపవలెను.——ఎం. ఎన్. శాస్త్రి ఆంధ్రుసన్సు

మెలుపాక, ఎలమంచిలిదగ్గర (విశాఖపట్నము జిల్లా)

ఫతేదర్వాజ శ్రీవెంకటేశ్వరోత్సవము

హైదరాబాద్ నగరములోని ఫతెదర్వాజయట శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయములో బ్రహ్మోత్సవము భావనామసం॥ మాఖశు॥౧౦ బుధవారము ౧౧ ఫిబ్రవరి ౧౯౩౫ మొదలునుంచి మాఖబ॥౧ మంగళవారము ౧౭ ఫిబ్రవరివరకు మాఖశు॥ ౧౩ శుక్రవారము ఉదయము కల్యాణమహోత్సవము. ర్థవ, సంగీతము హారతి. రాత్రికి హరికథ జరుగును. అని, అంబాదాసరావుగారు అడ్వొకేట్, కమేటి అధ్యక్షులును కృష్ణస్వామి ముదిరాజుగారు సహాయకార్యదర్శి తెల్పుచున్నారు

[illegible]

[illegible] భావనామసం మాఖశు॥ ౧౩ శుక్రవారం మొదలు నిత్యము ౯ హైదరాబాదు [illegible] గౌలిగూడ కు వెళ్లు శ్రీపత్రికమందిరములో శ్రీ మహామహోపాధ్యాయ యుటకు నిర్ణయములయినది. అందులో ప్రదర్శనము దేవునిపోరతి, తదుపరి కథరాధేమాయ రామాయణముకీర్తనచేయించి శ్రావ్యతలుగను సాధువులను సంతర్పణము పెట్టబడును. అనిప్రకటించుచు మహంతు రామభూషణ్ దాస్ గారు జనులకుండి యీధర్మకార్యములో ప్రవ్యవహారును [illegible] చున్నారు.

హజ్ యాత్ర

హైదరాబాదు ఆలియాహాజరత్ దులహాన్ పాదుషా బెగంసా॥ మహల్ దక్కన్ గారు గురువారంఅనగా ౫ ఫిబ్రవరీ ౧౯౩౫ రోజు హజ్ యాత్రార్థమై బొంబాయికివెళ్లిరని తెలియుచున్నది.

శ్రీ హైదరాబాద్ మహల్దక్కన్ దులహాన్ పాదుషా బెగంగారివెంట శ్రీయుత నవాబుసర్ నిజామతుజంగ్ బహాదర్, మౌల్వీహాకిం మఖ్దూమలిసా॥గారు శ్రీరాణిగారితో వెళ్లిరనియు తెలియుచున్నది.

౭ ఫిబ్రవరి ౧౯౩౫ సాలు శనివారమునాడు నవాబు సరునిజామతుజంగ్ బహాదరుగారు ౫ గంటలకు బొంబాయికివెళ్లి శ్రీరాణీ హాజరతుమహల్దక్కన్ దులహాన్ పాదుషాబెగంగారితో సహా హజ్ యాత్రలకు వెళ్లగలరని తెలియుచున్నది.

మౌల్వీహబీబ్ అల్తాఫ్ సా॥గారు జిరాయతు [illegible] వులసేరతేదర్మా] హజ్ యాత్రకై గతగురువారంనాడు నగరమునుండి వెళ్లిరని తెలిసినది.

ఉద్యోగ విషయములు

మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదరు గారు ఉస్మానాబాదుజిల్లాయొక్క ఆబ్కారీ మొహతమీంలగు మౌల్వీమిరాజిశంకర్ అలీఖాన్ గారికి రెండునెలలసెలవు ఖాన్ మంజూరియిచ్చుచు. వారిస్థానములో కరీంనగరుజిల్లా ఆబ్కారీ మొహతమీంమదద్ గారగు మౌల్వీమహమద్ మిర్జాసా॥గారిని రెండునెలలవరకుపనిచేయుటకై నియోజించుటకు ఆజ్ఞ నిచ్చినారని తెలియుచున్నది:

ఆరోగ్యశాఖసహాయకార్యదర్శియగు శ్రీ హ్మారిట్ గ్రెకో మహమ్మద్ షరీఫ్‌సాహెబుగారు పెద్ద శెలవుపై వెళ్ళియుండిరి, మరల తమ యుద్యోగమును స్వీకరించుటకు వచ్చిరని తెలియుచున్నది.

మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దర్ యమీనస్ సల్తనత్ గారిహాయంలోనే కొమ్మారెడ్డి తాలూకానుండి న్యాయాధిపతులు ఫిదాహుసేన్ గారు నిర్మలమను వాడనుహుసేన్ షాగారు కొమారెడ్డికి మార్పబడినట్లు తెలియుచున్నది.

శ్రీయుత వాలాషాన్ నవాబు మొఅజ్జంజా బహద్దర్ గారు ౭ ఫర్వర్ది ౧౩౪౭ తేదివాడు తమసెక్రటరీగా శ్రీ షేక్ యార్ జంగ్ బహద్దర్ గారితోను స్వదేశమునకు బోయినందున మౌలవీ ఫాజల్ గారు సెక్రెటరీస్థానమున పనిచేయగలరు.

శ్రీ సీతారామాంజనేయ హిందూవర్తక గ్రంథాలయము

వార్షికోత్సవము

సికింద్రాబాదు కొలిమాడీలో శ్రీ సీతారామాంజనేయ హిందూవర్తక గ్రంథాలయముయొక్క వార్షికోత్సవము ౧౬ ఫర్వర్ది ౧౩౪౭ ఫసలీ తేదివాడు జరుపబడునని బులెటిన్ పత్రిక తెలిపినది. ఆసభకు అధ్యక్షులుగ శ్రీయుత పులిజాల వెంకట రంగారావుగారు అధ్యక్షత వహింతురట.

సుంకము తప్పించుకొన్న మోటరు

గత మంగళవారమునాడు నల్లకుంటకల్లీ యనబడు వెళ్ళుటకు తగిన మోటారుకారు బొంబాయినుండి హైదరాబాదునకు వచ్చుచు నల్లకుంటా సైలాంర్గస్తి సరిహద్దులదాటి లోపల ప్రవేశించుచుండెను. అక్కడయుండు క్రోడ్గిరి జవాను మోటరును నిలుపవలసినదనెను. మోటారుడ్రైవరు ఆ అరపును లక్ష్యపెట్టక అతివేగముగా మోటారుతో పోయెను ఎవరో తెలియని స్త్రీ అకారులో ఉండెనని చెప్పుచున్నారు. నిజము కనుగొనుటకై విచారణ జరుగుచున్నది.

ఇద్దరు పెద్దల విరాళములు

సికింద్రాబాదువాసులగు బి. యస్. వెంకట్రావుగారు హైదరాబాదులోని హరిజనసేవా సంఘమునకు మోటారుకారును ధర్మము చేసినారు.

దివాన్ బహదర్ యస్. అరవముదయ్యంగారు కంచిలోని వేదపాఠశాలకు రు ౫౦౦లు విరాళము నిచ్చినారు.

అఖిలభారత మహమ్మదీయ మహాసభ

హైదరాబాదు పెద్దలకు ఆహ్వానము

అఖిలభారత ముసల్మానుల మహాసభ చెన్నపట్నములో ౧౫౪౭ ఫిబ్రవరి ౨౮, ౨౯ తేదీలలో జరుగును. దానికి హైదరాబాదు, బరోడా మొదలగు స్వదేశసంస్థానములనుండియు యితర ప్రాంతములనుండియు, అనేకులు ముసల్మానుప్రతినిధులు పోగలరు. మన హైదరాబాదులోని నవాబ్ బహదర్ యార్ జంగు గారు యీ మహాసభకు అధ్యక్షత వహించుదురని బులెటిన్ పత్రికవల్ల తెలియుచున్నది.

హత్యలు—మరణదండనము

మోమినాబాదులో గులాంహుసేన్ అను మధ్యవయస్కుడగు మహమ్మదీయుడొకడుగలడు. అతడు నిజాంరాష్ట్రములో బీదరుజిల్లాలోను ఉస్మానాబాదుజిల్లాలోను, బీదరుజిల్లాలో నుకలిపి ౧౬ మంది స్త్రీలను హత్యగావించెనని పోలీసువారు అతనిపై ఫిర్యాదు చేసిరి. గుల్బర్గాసెషన్సుజడ్జిగారు యీ నేరమును విచారించి నేరమునకు యావజ్జీవ కారాగారశిక్షను విధించిరి. ఈ తీర్పుపై హైదరాబాదు హైకోర్టులో పునర్విమర్శకోరబడెను. హైకోర్టుఫుల్బెంచికి పునర్విమర్శ శాఖయందు నవాబ్ హోష్యార్ యార్జంగుబహద్దరుగారును నవాబ్ సెదీక్ యార్ జంగు బహద్దర్ గారును, రాజాబహదర్ రాయ్ విశ్వేశ్వర్ నాథుగారును రెండు పక్షముల వాదములను విమర్శించుటయే గాక, నేరము పెట్టిన కాలపరిస్థితులు అనుకూలించినపాపులను మరికొన్ని విషయములను కూడ తెలిసికొనిరి. పోలీసుడైరక్టరులును పునఃపరీక్ష చేసిరి అంత గురూరిస్థలమునకు వెళ్ళి మంగళవారము ౧౬ వ తేదివాడు తీర్పుచెప్పుమునందితులపైనమోపబడిననేరముల స్వభావము గాను జాగ్రత్తగా పరిశీలించి అధారములు అనుమానాస్పదములు కానివి చూపబడినప్పుడు శిక్షతగ్గించుటకొప్పుదాయు విధించినదానిపై తగ్గించుటసాధ్యముకాదనిరి. ప్రభుత్వమువారి నేరమునితరప్రకారము వాదించుటకు ఒకప్లీడరునుకూడ ఏర్పాటు చేసియుండిరి.

తీర్పునుజదివిన న్యాయమూర్తి రాయ్ విశ్వేశ్వర్ నాథుగారు తీర్పుచెప్పుటకు ముఖ్యవిషయములను కొన్నింటిని వివరపరచిరి.

ప్రస్తుతము విచారించినవి రెండుహత్యలు. ఒకదానిలో విషయమేమనగా, నిందితుడు ౨౯ బహమన్ ౧౩౪౩ తేదివాడు ఉస్మానాబాదుజిల్లాలోని లాతూరు తాలూకాలో గంగాపూరుగ్రామమునకు పోయివచ్చుచుండగా అతనికి కుక్కునెడిబాయి అను ఒకబాలిక కనబడెనట. ఆబాలికకు ౧౨ ఏండ్ల వయసు. అదితననింటికి పోవుచుండెను. వెంట నేనిందితుడుఆ బాలికగొంతుకోసి శరీరముపైనసొమ్ములనుకలదుకొని పారిపోయెను, ఒక నెలతర్వాత నిందితునివెనక పోలీసువారు పట్టుకొనగా అతడు తాను దాచిపెట్టిన సొమ్ములను, తాను ఆబాలిక గొంతుకోయుటకై ఉపయోగించినకత్తిని చూపెను.

రెండవహత్య మొదటిహత్యజరిగినవెనుకనే జరిగెను. కాని యీహత్య బాబల్గా అనుగ్రామములో జరిగెను. చంపబడిన వాడిబిహామీ అను ౫౦ ఏండ్లస్త్రీ. ఆమె తనపొలములో కుమారునితోను కుమార్తెతోనువుండెను. వారిద్దరిని ఆగ్రామముపై తెన్నునికి పంపివేసి ఆమెను నిందితుడు చంపి సొమ్ములు తలుచుకొని పారిపోయెను.

గుల్బర్గా సెషన్సుజడ్జిగారు తీర్పుచెప్పినప్పుడు అనేక కుటుంబముల హత్యచేయునప్పుడెల్ల తనకు ఏయొకరుగాని కనిపెట్టకుండునట్లు గమనించి నేరము చేయుచుండెనని చెప్పెను. అతని నేరముచే నిన్ని హత్యలేర్పడుట అతడు పిచ్చివాడగుటచేతగాని లేక సొమ్ముదొంగిలింపగోరుటచేతగాని కాదనియు, ముఖ్యరహస్యముచూడగా హత్యలుచేయుట అతనికి ప్రకృతియైనట్లు కనబడుచున్నదనియు పోలీసువారుచెప్పియున్నారు. పోలీసువారి తరఫున ౨౮ మంది సాక్షులు విచారింపబడిరి.

---

౧౦౯ హత్య్, ౦౬౪ హత్య వారయ్యలను మగసుమవాక సు. కుమారహత్యలను నిర్ధరించినట్లు నేరము జోరంగాబాదు సెషన్సుజడ్జిచే విచారింపబడెను. తీర్పు నేరము రుజువు చేయబడి ముద్దాయిలకు యావజ్జీవకారాగారవాసము విధింపబడెను. ఈకేసు పునర్విమర్శకై హైదరాబాదు హైకోర్టువారియొద్దకు తేబడెను. హైకోర్టుయొక్క ఫౌజ్దారీ ముఫాఫిఖ గతమంగళవారము తమతీర్పును చెప్పినది. లేవనియు మ. ఘు. శ. ప్రమవృగారు ఆమోదించినచో మరణదండన విధింపబడునని తీర్పుచెప్పబడెను.

వరకోల్ తాలూకాలో వేరపల్లిగ్రామములోనుండు ౫ తోట్ల తనకున్నకోలాహలమునుమమేసింతానును ఆ హత్యచేసికొన యున్నందునట. ఈ రెండు నేరములను ఆమె చేసినదనియు వరంగల్లుసెషన్సుజడ్జీగారు ఆమెకు యావజ్జీవ కారాగారవాసశిక్ష విధించిరి. ఈతీర్పుపై హైదరాబాదు హైకోర్టులో పునర్విమర్శకోరబడెను. హైకోర్టువారుకూడ సెషన్సుజడ్జిగారితీర్పు గతమంగళవారమునాడు ధ్రువపరచిరి.

హైదరాబాద్ హజ్‌యాత్రికుల అపూర్వసంఖ్య

రాపర్వర్దీన్ ౧౩౪౭ సా

నవాబు సర్ నిజామత్ జంగ్ బహదర్ గారు ఫర్వర్దీన్ ౧౩౪౭ సా॥ శనివారము సాయంత్రము ౫ ౧/౨ గం॥కు హజ్‌యాత్రార్థము నర్సులకునాంపల్లి స్టేషనులో సెక్కండ్ ఎక్స్‌ప్రెస్ బొంబాయిప్రయాణమొనర్చిరి. వీరినిసాగనంపుటకై హిందువులుమహమ్మదీయులు యనేకులుకూడివచ్చియుండిరి.

ఓక్షవారు ఆంధులో ముఖ్యులు కర్నల్ ట్రెంచ్ గారు, నవాబు మీర్ జాఫర్ జంగ్ నవాబ్ ఫాయజ్ జంగ్ బహదర్. వీరందరు యాత్రికుని పుష్పమాలాలంకృతుని గావించిరి.

ఈసంవత్సరము హజ్‌యాత్రకై హైదరాబాదునుండి పోవుయాత్రికుల సంఖ్యచాలయెక్కువగానున్నది. దీనికికారణము యీసారియాత్రహజ్జె అక్బర్‌గా జరుగుచుండుటయే. హైదరాబాదురాష్ట్రమునుండి వచ్చువారికిగాను ౫౦౦స్థానములు ప్రత్యేకించబడియుండెను. కాని ఇప్పటికి పోయినవారు ఆమాత్రమే గాక యింకను అనేకులు పోవుచున్నారని తెలియుచున్నది.

అందువల్లయిప్పుడు యాత్రికుల సంఖ్య హెచ్చినది. వారిసంఖ్య రెండువందలవరకు ఆయినట్లు తెలియుచున్నది. వీరికి స్థానము దొరకగలదో లేదో బొంబాయిపోయినతర్వాత తెలియును.

ప్రభుత్వవైర్‌లెస్‌స్టేషన్

మహబూబ్‌అలీ డైరెక్టరగుట

టప్పాశాఖలో ప్రత్యేకపన్నా మొహతెమీంఅగు సయ్యద్ మహబూబ్ అలీగారు ఫిబ్రవరి ౩ వ తేదినాడు తనపనిని నికియున్న మీర్జా బేగ్ గారికి అప్పగించి ప్రభుత్వ వైర్‌లెస్ స్టేషన్ డైరెక్టరుపదవి స్వీకరించిరి. అసాయంకాలము భారతీయసంగీతమున్ను యూరోపియను సంగీతమున్ను జరుపబడెను.

మునపటగోడా హోంసెక్రటరీయగు నవాబ్ జాఫరుజంగుబహదరుగారు "రేడియోద్వారావిద్య" అను విషయమును గూర్చి చిన్నఉపన్యాసమొసంగిరి. ఆఉపన్యాసమున్ను బ్రాడ్‌కాస్టు చేయబడెను.

గోలకొండ పత్రిక

శ్రీభావనామ సం॥ మాఘ శు॥ ౮

సోమవారము

సెకండరీవిద్య

ప్రైమరీవిద్యనుగురించి కొంత చర్చించి యుంటిమి. ఇక దానితర్వాతి విద్యను గురించి యాలోచింతము. దానినే ఇంగ్లీషులో సెకండరీవిద్య యందురు. డాక్టరుమెకంజీ సూచనప్రకారము ఈ విద్యమూ డేండ్లదిగానుండును. అనగా మిడిల్ తరగతివరకనునర్థము. ఈ సెకండరీవిద్య పూర్తియగు వరకు విద్యార్థికి జ్ఞానము చాలావరకు అలవడి యుండవలెను. ఈ సెకండరీవిద్యా సమస్య చాలక్లిష్టమైనది. ఇక్కడనే అభిప్రాయభేదములకు కావలసినంత యవకాశము కలదు.

మొట్టమొదటి శంక ఆదిశంకయే. ఇందు ప్రధానబోధ ఉర్దూలో ఉండవలెనా, ఇంగ్లీషులో నుండవలెనా, లేక మాతృభాషలో నుండవలెనా? అనువిషయము ప్రభుత్వమువారిని ప్రజలను బాధించుచున్నది. ఉర్దూ మాతృభాషగా గలవారు ఉర్దూలో నుండవలెనందురు. కొందరు హిందువులుకూడ ఉర్దూలోనుండవలెనని కోరినారని వినుచున్నాము. కాని డా॥ మెకంజీగారి అభిప్రాయమేమో వ్యక్తమగుటలేదు. డాక్టరుగారు తమసూచనలో సెకండరీవిద్యను రెండుభాగములు చేసినారు. ఒకటి గ్రామశాఖ (rural) ఇంకొకటి నగరశాఖ (urban). గ్రామశాఖలో వ్యవసాయము ప్రధానముగా నుండవలెననియు నగరశాఖలో పరిశ్రమలు, వ్యాపారము ప్రధానముగా నుండవలెననియుచెప్పినారు. (నగరశాఖయనగా ఖస్బాశాఖ యని యర్థము. ఖస్బాయనగా ౫౦౦౦ జనసంఖ్య కన్న హెచ్చుగానుండు ప్రదేశము.) నగరశాఖలో ద్వితీయభాష ఇంగ్లీషు నిర్బంధముగా (Compulsory) నుండవలెననియు, ప్రధానబోధ (medium) వర్నాకులరులో నుండవలెననియు చెప్పినారు. వర్నాకులర్ అనుపదము ఆంగ్లపదము. దానికర్థమే మన, మాతృభాషయని. కాని ఇక్కడ కొందరు బుద్ధిమంతులు వర్నాకులర్ అనగా ఉర్దూయని నిర్వచనము చేసికొనుచున్నారు. ఈ యర్థమే ప్రామాణికమగునట్లైతే అప్రామాణికమగునట్లు ఇంగ్లీషునిఘంటువులలోగాని దేశినిఘంటువులలోగాని లేదు. కావున వర్నాకులర్ అన సర్వదా మాతృభాషయనియే గ్రహింపవలెను. కాని నగరశాఖలో నీప్రకారము డాక్టరుగారు సెలవిచ్చినను గ్రామశాఖవిషయమై నేరుగా నభిప్రాయమీయలేదు. దానియర్థమేమన డాక్టరుగారు గ్రామశాఖయందు కూడ మాతృభాషలోనే విద్యయియ్యవలెనని యభిప్రాయపడినారని యూహింపవలెను.

ఇక్కడనే వచ్చినది చిక్కు. మాతృభాషలు ఈరాష్ట్రములో నాలుగు తెనుగు, మరాటీ, కన్నడీ, ఉర్దూ—కావున ప్రతిగ్రామములో నాలుగు బళ్లుండవలెనా, నాలుగింటికి ఖర్చుచేయవలెనా? చేసిన, ద్రవ్యమెక్కడనుండి తేవలెను? కావున నీ సమస్యను పరిష్కరించుటకొరకు మన ఉర్దూ ప్రధానభాషగా నుంచుటయే అని కొందరు వాదించుచున్నారు.

మాకు ఉర్దూపైన ద్వేషములేదు. కాని మాతృభాషపై ప్రేమకలదు. ప్రతివానికి మాతృభాషప్రేమ తనమాతపై ప్రేమవంటిదిగానుండుట సహజము. కావున ఉర్దూద్వారా విద్యచెప్పించిన జనులకేమైన లాభమా? ఉర్దూ మాట్లాడువారు నూటికి ౧౦మంది కలరు అనువిషయము మిదివరకే చెప్పినాము. పదిమందిభాష ౯౦మందిమీద మోపుట న్యాయమా? న్యాయమో అన్యాయమో యీరాష్ట్రపు రాజకీయభాష ఉర్దూ కావునను ఉర్దూ ఇంచుమించు అందరికిని తెలియును గనుకను నాలుభాషలలో విద్యచెప్పించుటకానిపని కావునను, యీప్రకారమే చేయుట యుక్తమని మరి కొందరివాదము. కాని యీకారణములన్నియు సరియైనవికావు. ఉర్దూ రాష్ట్రభాషయంతటను కాదు. మిలిటరీ, రైల్వే, అబ్కారీ, గ్రామదఫ్తరములు, వగైరాలలో ఉర్దూలేదు. అయిననుఒకవేళ ఉర్దూ రాష్ట్రభాషయని యొప్పికొనినను ఆకారణముచే ప్రతివిద్యార్థియు ఉర్దూనేర్చికొనవలసిన యవసరముగలదా? బ్రిటిషిండియాలో ఇంగ్లీషు రాష్ట్రభాషయగుటచే ప్రతిసెకండరీ విద్యార్థికి ఇంగ్లీషులోనే ప్రధానబోధచేయుచున్నారా? ఇంగ్లీషు బలవంతపు ద్వితీయభాషగాచేసి పాఠములన్నియు బాలుర మాతృభాషలో నేర్పుచున్నారు. ఇది ముఖ్యముగా గమనింపవలసినవిషయము. ఇప్పుడు మద్రాసువిద్యాపీఠమును, ఆంధ్రవిద్యాపీఠమును సెకండరీవిద్యనేకాక హైస్కూలువిద్యకూడ బాలుర మాతృభాషయందే నేర్పించుచున్నారు. స్కూలు ఫైనల్ పరీక్షలో సహితము బాలురకు తమ మాతృభాషలోగాని ఇంగ్లీషులోగాని యిష్టమువచ్చినట్లు వ్రాయుటకు అనుజ్ఞనిచ్చియున్నారు. బొంబాయి విద్యాపీఠమునను ఇదేకథ.

పరాంజెపేగారు బొంబాయిలోని మాతృభాషాబోధనాపద్ధతిని గురించి వ్రాయుచు నిట్లు సెలవిచ్చినారు:

"Those who answer history paper in their mother tongue do as a rule far - better in the examination than these who answer in English... Even the staunchest advocates of the use of English for class room instruction in Indian schools have admitted the superiority of the mother togue in that respect

"చరిత్రలో పరీక్షయిచ్చినవారిలో మాతృభాషవ్రాసినవారు ఇంగ్లీషులో వ్రాసినవారికన్న మేలుగానున్నారు. ఇంగ్లీషే బడిలో నేర్పవలెనని పట్టుపట్టినవారుకూడ యిప్పుడు మాతృభాషయే లాభకారియని యొప్పుకొనుచున్నారు." అని వారభిప్రాయమిచ్చి అంకెలతో తమగ్రంథమున రుజువు పరచినారు.

అయితే ఒక ప్రబలమైన అడ్డంకు కలుగుచున్నది. మాతృభాషలోనే విద్యచెప్పించవలెనని ప్రతిచోట నాలుగు నాలుగుబళ్లు ఏర్పాటుచేయవలెనా? అని ప్రశ్నింతురు. అవసరములేదు. ఏలన:----

౧. బ్రిటిషిండియాలో బొంబాయి, మద్రాసు రాజధానులలో నొక్కొక్కచోట నాలుగు కాదు పదిభాషలుమాట్లాడువారున్నారు. మద్రాసురాజధానిలో తెనుగు, తమిళము, కన్నడము, మళయాళీ, ఓఢ్రము, తులు, ఉర్దూ, మరాటీ మాట్లాడువారున్నారు. ఇవిగాక సిక్కులు, సింహళీలు, హిందీవారు, అడవిమనుష్యులు, ఇంగ్లీషువారు, పరాసులు, మున్నగువారు కొద్దికొద్దిగా అందందు కానవత్తురు. కావున వీరందరికి ఒక్కొక్కచోటున పదిపదిబళ్లు పెట్టినారా? లేదు. వారుఒక్కొక్క జిల్లాప్రధానభాషయేదియోనిర్ణయించినారు. ఆజిల్లాభాషలోనే బళ్లలోని పాఠములు నేర్పబడును.

౨. మన రాష్ట్రమందును మరట్వాడీ జిల్లాలు ఏర్పాటుగానున్నవి. తెలంగానా జిల్లాలేర్పాటుగానున్నవి. రాయచూరు గుల్బర్గాజిల్లాలలోని ప్రధానభాష కన్నడీ. ఇక ఉర్దూప్రశ్న—ఉర్దూవచ్చినవారు ప్రతిజిల్లాలోను కొంచెముకొంచెముగానున్నారు. తెలంగానాలో సాధారణముగా ప్రతిజిల్లాలో నూటికి ౪ గురు ౫ గురు కన్న హెచ్చు లేరు. మరాట్వాడాలో మాత్రము ప్రతిజిల్లాలో నూటికి ౧౦ నుండి ౧౫ వరకున్నారు. హైద్రాబాదునగరములో నూటికి ౪౦ వంతుననున్నారు. ఉర్దూ రాజభాషయగుటచే ఉర్దూ మాతృభాషగా కలవారినిమాత్ర బ్రిటిషిండియాలోవలె జిల్లాభాషను నేర్చుకొనుమని చెప్పుటకు ధైర్యమెవరికికలదు? బ్రిటిషిండియావారు సర్వతంత్రస్వతంత్రులు. మనమును వారేదిచేసిన అదియె చేయవలెనని నియమమా యందురేమో! అట్లైన ఉర్దూకుమాత్రం ప్రత్యేకపు బళ్లేర్పాటుచేయుడు. వద్దనువారెవరు. కాని యిది ప్రపంచపద్ధతికాదు. లీగ్ఆఫ్నేషన్సు (నానాజాతిసమితి) వారు ఏదేశములోనేభాష నూటికి ౨౦ కన్న లేక ౨౫ కన్న తక్కువజనులచే మాట్లాడబడునో దానికి ప్రత్యేకముగునేర్పాటులుచేయు జిమ్మేదారి ప్రభుత్వమువారిదికాదని నిష్కర్షగా నిర్ణయించినారు. ఆనిర్ణయము సర్వదేశములందును ఆదర్శముగా తీసికొనదగినట్టిది.

ఆనిర్ణయముప్రకారము నూటికి ౨౦ కన్న తక్కువగు జనులచే మాట్లాడు భాషకలవారు నూటికి ౮౦ కన్న హెచ్చుగా మాట్లాడువారి భాషలోనె (యిష్టముండిన----బలవంతములేదు) విద్య నేర్చుకొనవలెను. కాని ఏదేశమందును నూటికి ౧౦ మంది మాట్లాడువారి భాషలోనే మిగత ౯౦ మంది ప్రధానబోధము పొందితీరవలసినదేయని నిర్ణయింపలేదు.

అయితే ఉర్దూ మాతృభాషగాగలవారు తమ భాషతప్ప యితర దేశభాషలద్వారా విద్యనేర్చుట కిచ్చగించరుఅని యందురేమో! అందుకు గాక. ఉర్దూరాని ౯౦ మందిమాత్రము ఉర్దూలోనే నేర్చుకొనుమను నిర్బంధమేల? వారికీసూత్రము వర్తించదా? అట్లైతే హిందువులకు ఉర్దూరానిది యుద్యోగమునున్న అందురా? ఇప్పుడు ఎందరుహిందువులు ఉద్యోగములపై ఆధారపడియున్నారు? హిందువుల కది తప్పిన జీవనోపాధి లేదా? ఒకవేళ హిందువుల కందరకును నుద్యోగములు దొరకునేర్పాటు చేసిన (ఇది కేవలము తర్కముకొరకై ప్రయోగింపబడిన యూహనే సుమండీ!) ప్రతిసంవత్సరము నూటికొక్కనికి సర్కారీ నౌకరీ దొరకును. హెచ్చుండురా ఇద్దరనుడు. కావున తక్కిన ౯౯ మందిఒకరిద్దరకుగారు తమకర్థముగాని భాషద్వారా చదువవలెనా?

కాని ఉద్యోగములను యిచ్చగించువారికి వేరేవిద్య యిప్పించవలెనని సర్ హైదరీగారుకూడ సెలవిచ్చినారు. అదేప్రకారము ఉర్దూ కెన్సు పరీక్షయొకటి నిష్పాక్షిక కమిటీచే కావించిన యీయిబ్బంది తొలగిపోవును.

ఈ సందర్భములో గమనింపవలసినదొక్కటిగలదు ప్రతిగ్రామములో నాలుభాషలులేవు

బళ్ల ప్రధానభా[illegible] కన్నడో ములు తీస్తూలేనివి [illegible] ప్రస్తుతమైన పాఠశాల లలోనే మరాఠీయో లేక కన్నడీయో మాట్లాడుజనులు దొరుకుదురు. అట్టిచో ప్రతిచోటనాలుగుబళ్లవసరములేదు. రెండుబళ్లుంచవచ్చును. లేదా, ఒకేబడిలో ఉపాధ్యాయులరకుగాను ఒకరిద్దరు ఉర్దూకూడ హెచ్చుగా తెలిసిన గురువులను నియోగించినయిబ్బంది తొలగిపోవును.

అట్లుచేసినను వ్యయము హెచ్చుగాదాయనుటదింకొకయాక్షేపణము. (అడుగడుగునకు ఆక్షేపణములే! అది మన గ్రహచారము.) అయినను కావచ్చును. లేదా లేకపోవచ్చును. అదెట్లుందురా! ఇప్పుడు విద్యపై వ్యయముచేయువాటిలో కొన్ని యనవసరముగా వ్యయమగునవి తీసివేయవచ్చును. తర్జుమాశాఖపై యెంతిఖర్చు పెట్టుదురో ప్రభుత్వమువారన్నియు తెలిపి దానినిమాత్రము తమసాంవత్సరికనివేదికలో తెలుపలేదు. అది తీసివేయదగినదే. (Indirect Expenditure) సీధా కాని వ్యయములో ౧౩౪౧ ఫసలీలో ౪౦ లక్షల ౯౭ వేల చిల్లరఖర్చుచేసినారు. అందు సుమారు ౧౩ లక్షలు "ముతఫర్రుక్" "వగైరా"ల మీద ఖర్చుపెట్టినారు. ఇట్టివింకెన్నియో తగ్గింపవచ్చును తనిఖీ (Supervision)కై చాల ఖర్చు అగుచున్నది. విదేశములో చదువువారికై చాలద్రవ్యమిచ్చుచున్నారు. మనదేశములో లేని చదువు విదేశములోనున్నదా? ఆచదువు చదివి వచ్చినవారు ఏమేమివిపరీతపుపనులు మనకు చూపించినారు. ఇవిగమనించి ఆవ్యయముగూడ తగ్గింపుచేయతగినదే! ఇట్లు వ్యయముతగ్గించుట ముఖ్యము. అక్కడికి విద్యావ్యయము హెచ్చింతురనందురా? అవసరమైన చేయవలసినదే. మనరాష్ట్రములో చేయుచున్నవ్యయము చాలతక్కువే.

తిరువాన్కూరు లో	విద్యకై ఖర్చు	౪౧ ప్రతిశతి			
బరోడా	,,	,,	,,	౩౩	,,
మైసూరు	,,	,,	,,	౧౭౫	,,
హైదరాబాదు	,,	,,	,,	౮౫	,,

అనగా మనరాష్ట్రముకన్న సుమారు ఐదంతలు హెచ్చుగా తిరువాన్కూరు సంస్థానమున్న, నాల్గింతలు హెచ్చుగా బరోడా సంస్థానమున్న, రెండంతలు హెచ్చుగా మైసూరు సంస్థానమున్న ఖర్చుపెట్టుచున్నవి. మన రాష్ట్రములో మైసూరంతఖర్చుపెట్టిన చాలును.

ఇప్పటికే విషయము చాలహెచ్చిపోయి నదికాన తక్కినవచ్చేసంచికలో ముందుచేయుదును.

నగర రక్షక శాఖ సంస్కారణము

క్రొత్త కొత్వాలుగారి క్రొత్త స్కీము

నవాబ్ రహమత్ యార్జంగు బహద్దర్ గారు కొత్వాలు పనిస్వీకరించినదిమొదలు నగరరక్షకశాఖలో పనియెట్లు జరుగుచున్నదిచూడగా వారికికొన్ని సంస్కరణము లవసరమనితోచినవి. ఇదివరకేకొన్ని సంస్కరణములను వారుప్రవేశపెట్టినారు. అందులో ఒకటితమపైనుండుభారమును నలుగురైదుగురధికారులకు పంచిపెట్టి ఒక్కొక్కరికి ఒక్కొక్కవిషయమునజిమ్మాపెట్టుట. ఇప్పుడువారుమరియొకసంస్కరణముదలపెట్టినారు. ఇక్కడిపోలీసు అధికారులకు బ్రిటీష్ఇండియాలోని పోలీసు అధికారులకంటె ఆఫీసుపనియెక్కువగా నున్నదట. అట్లుండకూడదనియు, పోలీసుఅధికారులు ముఖ్యముగా గమనించవలసినపని నేరములు జరుగకుండచేయుటయేయనియు రహమత్ యార్జంగుగారు దృష్టిలోనుంచుకొని అధికారులకు ఆఫీసుపనిని తగ్గించి, నేరములు జరుగకుండచూచుటకు వారికియెక్కువ అవకాశములుగల్గునట్లుగా స్కీమునొకదానిని తయారుచేసినారు. ఇది త్వరలో అమలు చేయబడునని బులెటిన్ పత్రిక వ్రాయుచున్నది.

[illegible] నివేదిక

౩౦ యిస్ఫందార్ ౧౩౪౪ ఫ తో అంతమగువారము

శీతోష్ణములు

వరంగల్లు, ఔరంగాబాదు, బీడు, జిల్లాలు తప్పతక్కినజిల్లాలలో వర్షముసాధారణముగా అన్నిచోట్లలోను లేలికగా కురిసెను. బీదరులో వడగండ్లుపడెను. షాహాపూరులో (గుల్బర్గాజిల్లా) అన్నిచోట్లలోకంటె యెక్కువగా ౩.౪౧ అంగుళములుకురిసెను. కరీంనగరుజిల్లాలోని సిరిసిల్లాలో ౦.౦౭ అంగుళములుకురిసెను. మొత్తముమీద ప్రతిజిల్లాకుసరాసరిన ౦.౭౧ అంగుళములుకురిసెను. చల్లగానుండెను. ఆకాశమునందు మేఘములుక్రమ్మియుండెను.

పైరు

ఖరీపుప్రత్తియెత్తుట దాదాపు పూర్తియైనది. రబీకి అక్కడక్కడ యీమధ్యవర్షముల వల్ల నష్టముసంభవించినది. దానికోతజరుగుచున్నది.

తాటీవిత్తుట యింకనుజరుగుచున్నది. కొన్ని ప్రాంతములలో యీపైరుకకలుపుడియుచున్నారు. కొలదిచోట్లలో నాట్లునాటుచున్నారు.

మేత నీరు

గుల్బర్గా, ఉస్మానాబాదు, రాయచూరు జిల్లాలలో కొన్నిప్రాంతములలో పశువులమేత తక్కువగానున్నది. రాయచూరులో కొలదిప్రదేశములలో త్రాగుటకునీరును తక్కువగానున్నది. వరంగల్లు కరీంనగరు, ఆదిలాబాదు, గుల్బర్గా, ఉస్మానాబాదు, రాయచూరుజిల్లాలలో కొన్నిభాగములలో పశువులవ్యాధి ప్రబలియున్నది.

ధాన్యముల చిల్లర ధరలు

గోధుమలు	హాలీ రూ ౧ కి,	౯½ శేర్లు
బియ్యము	,,	౯½ ,,
జొన్నలు	,,	౧౩½ ,,

జిల్లారక్షకశాఖసభ

హైదరాబాద్ [దక్కన్] ౭ ఫర్వర్దీ ౧౩౪౪ ఫ — జిల్లారక్షకశాఖమహాసభ మొన్నటినుంచి జరుగుచున్నది. తేది ౯ ఫర్వర్దీ ౧౩౪౪ నాడు ఆఖరుదినమని తెలియుచున్నది. ఈసమావేశమునకై ఉస్మానాబాదునుంచి, అక్కడి రక్షకశాఖ ముహతెమీంఆగు యస్. యమ్. రెడ్డిగారువచ్చియున్నారనియు, మరియువారు మహాసభఅయినతర్వాత వెళ్లగలరనియు తెలియుచున్నది.

హైద్రాబాదు సికింద్రాబాదుల లోనికి దిగుమతులు

బహమన్ ౧౩౪౪ ఫ.

బహమన్ ౧౩౪౪ ఫ. నెలలో హైద్రాబాదు నగరములోనికిని సికింద్రాబాదుపట్టణమున (కంటోన్మెంటుతో సహా) లోనికి నిజాంరాష్ట్రములోని జిల్లాలనుండియు, తక్కినఇండియానుండియు, యితరదేశములనుండియు దిగుమతిచేయబడినవస్తువులవివరములు ఒక్కొక్కటికి మణుగులుగలపట్టీలో యీక్రింద తెలుపబడుచున్నవి:—

జిల్లాలనుండి	తక్కిన యిండియానుండి	ఇతరదేశముల నుండి	ధాన్యములు
౭౪౮౧౫	౩౭౭	౭౯౦	గోధుమలు
౭౦	౧౧౮౯౦	...	గోధుమపిండి
౧౮౦	...	...	పప్పు
౧౫౯౧౧౯౦	౧౬౭౯౧౦	...	బియ్యము
౧౭౧౯౫	౩౦౦	...	జొన్నలు
౭౮౪	...	...	సొజ్జలు
౭౩౦౫౦	...	...	మినుములు
౧౩౫౭౦	౪౫౫౫	...	శనగలు
౭౯౫	...	...	ప్రత్తివిత్తు
౧౦౯౪౦	౩౪౫	...	నెయ్యి
...	౭౮౭	...	తేయాకు
...	౫౪౦౧౫	...	చక్కెర

ఆరోగ్యశాఖవారి నివేదిక

ప్లేగు

హైదరాబాదునగరములోను, పరిసర గ్రామములలోను కలిపి ఆక్టోబరు ౧౬ తేదీతో అంతమగు వారములో ౧౫ మంది ప్లేగుతగిలినట్లును ౧౫ మంది ప్లేగుచే మరణించినట్లును తెలియుచున్నది. ఒక రుతుకాలమందు ప్లేగుతగిలినేగా ఐసోలేషను ఆసుపత్రిలో చేర్చబడి మరణించిరి. తెంటుకలలో ప్లేగువ్యాపింపచేయు ఎలుకలుదొరకెను. అట్టియెలుకలు దొరికిన ప్రదేశములన్నియు, బావులు మొదలగునవి ఫినాయిలుతో కడుగబడి గంధకపు పొగవేయబడగా మంచిఫలితము కలిగె. ఎలుకలను చంపుటకు విషము పెట్టియు పట్టుకొనుటజరుగుచున్నది. ఎలుకబొందలలో గంధకపుపొగవేసి వానిని నిర్మూలము చేయుచున్నారు. ౧౨౦ మందికి ప్లేగురాకుండ టీకాలు వేయబడెను.

ఆక్టోబరు ౨౩ తేదీతో అంతమగు వారములో ౧౫ మందికి ప్లేగుతగిలి ౧౧ మంది మరణించిరి. పరిసర గ్రామములలో ౩ మందికి తగిలి యిద్దరుచచ్చిరి. ప్లేగుగల యితర ప్రదేశములనుండి ప్లేగుతగిలివచ్చినవారు ఐసోలేషను ఆసుపత్రిలో యిద్దరును, గాలిపురమునకు యిద్దరు వచ్చిరి. ౧౧ యిండ్లనుండి ప్లేగుఎలుకలు తీసుకొనబడిన తర్వాత ఆయిండ్లను మట్టుపెట్టి ఫినాయిలుతో కడిగి గంధకపుపొగ వేయబడెను. మంచిఫలితము కలిగెను వారమంతయు ఎలుకలతో నున్న ఎలుకలు కొనబడుచుండెను. మరొకవంక ఎలుకబొందలు గంధకపుపొగవేయబడి పూడ్చివేయబడుచుండెను. ౧౭౫ ప్లేగుటీకాలు వేయబడెను.

మొదడువెన్నెముకజ్వరము

నివేదికవారములో యిద్దరు జ్వరము తగిలినవారు ఐసోలేషను ఆసుపత్రిలో చేర్చబడిరి. పూర్వవారములోను గూడ యిటువంటివారు చేర్చబడిరి.

స్ఫోటకము- కలరా

నివేదికవారములలో స్ఫోటకముకలరా తగిలినవారెవరును ఐసోలేషను ఆసుపత్రిలో చేర్చబడలేదు గాని పూర్వవారములో స్ఫోటకము తగిలినవారు నల్గొండనుండి ఒకరు హైదరాబాదు నగరమునుండి యిద్దరును ఐసోలేషను ఆసుపత్రిలో చేర్చబడిరి.

మొత్తముమీద నగరారోగ్యము సంతృప్తికరముగ నుండెను.

సి. బి. సెత్నాగారు

సి.బి.సెత్నాగారు బొంబాయి స్థానిక కౌన్సిలు సభ్యులు గౌరవకార్యదర్శి మరియు బొంబాయి బ్రాడుకాస్టింగుసర్వీసుకును యిండియా బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసుకును డైరక్టరు. వీరుగత గురువారము హైదరాబాదునకు వచ్చియుండిరి. ఆనాడు సాయంకాలము వీరు సికింద్రాబాదులో జిల్లా స్కౌటు మాస్టరు ఎ రుబియస్ గారితో కలిసి మహబూబు కాలేజి ట్రూపులను చూచిరి. శుక్రవారం ఉదయం హిందూబాలురవసతిగృహపు ట్రూపును, వెస్లీహాస్టల్ ట్రూపును చూచిరి. వీరునిజాం రాష్ట్రములో స్కౌటు ప్రచారకార్యాలయము చేయుచున్న పనిని అభినందించిరి.

[illegible] లక్ష్మీనారాయణ రావుగారు

ఓటుకూరి లక్ష్మీనారాయణరావుగారు [౩౦-౮-౪౪వ.] రాత్రి ౯ గంటలకు పరమపదించిరని తెలుపుటకు యెంతయో విచారించు చున్నాము.

కీర్తిశేషులగు ఓటుకూరి లక్ష్మీనారాయణరావుగారు ఖమ్మంమెట్టు తాలూకాలోని కోనాయిగూడెం వాస్తవ్యులు. ఆగ్రామమునకు పట్వారీలు. మంచిధైర్య సాహసములుకలవారు. తామెంచి దలపెట్టిన కార్యమును ఆచరణయందుంచుటలోగల కష్టనష్టములకు లెక్కింపక కార్యమునకు ముందంజ వేయుచుండెడి వారు.

క్రిందియుద్యోగులు అధికారులు విపరీతముగా లంచము లతినుచున్నారని తలంచుచుండెడి రోజులలో సుమారు ౧౫ సంవత్సరముల క్రిందట ఖమ్మంతాలూకాలో కల్కి క్రిసంఘము వారీరకోనసంఘమును స్థాపించినవారిలో ముఖ్యులు. అకోజులలో లంచముల యిచ్చుట అధికారులను ఎదిరించి వారి ఆగ్రహమునకు గురియైనను లక్ష్యపెట్టక పట్టుదలతో వారిని ఎను కొని కార్యసాఫల్యము నొందినారు.

జోగిపేటలో ప్రథమాంధ్రమహాసభ జరిగిన తరువాత అస్పృశ్యతను గూడ పాటించువారు కారని బంధువులును పురోహితులును వీరింటికి వచ్చుట మానివేసిరి. అయినను చలింపలేదు.

వితంతువుల విలాపముల నాలకించి వారికష్టముల దొలగింప కంకణము కట్టుకొనిరి. ౫ సంవత్సరములలో ౫. ౬. స్త్రీపునర్వివాహములకు సంబంధముల కుదిరించి తానుస్వయముగా వివాహములచేసెను. ఆవివాహములలో వారుపడిన శ్రమ, చూపిన ధైర్యసాహసములు వీరికెలింగంపంతులుగారినిమించినవంతో చినవి.

౨-౩ మూడుమాసములనుండి పంజా వ్యాధితో బాధపడుచున్నను అంధ్రమహాసభను ఖమ్మంమెట్టునకు అహ్వానించుటకు ప్రోత్సాహ మొసగి తానుస్వయముగ అచ్చటనివాసమేర్పరచుకొని పనులను చేయించుటయందు అలోచన చెప్పుచు ఆంధ్రమహాసభ జయప్రదము గాజేయుటకు కారణభూతులలో నొకరైరి. ఈమాఘమాసములో వీరు ౪-౫ స్త్రీపునర్వివాహములను చేయ సంకల్పించి యుండిరి. సంబంధముల కుదుర్చుచుండిరి. వారికోరికలు నెరవేరకముందే భగవంతుడు వారిని తన సాన్నిధ్యమునకు చేర్చుకొని సంస్కరణ వ్యాపులకు ఆఘాతంగము కలిగించెను.

కీ. శే. ల ఆశయములను వారిపుత్రులు దీర్చవలెనని కీ. శే. ఆత్మకు శాంతి కలుగునట్లును చేయు గాకయని భగవంతుని ప్రార్థించుచున్నాము.

కీర్తిశేషుల అంత్య సంస్కారము

మ. రా. రా. శ్రీ ఓటుకూరు లక్ష్మీనారాయణరావు ఖమ్మంతాలూకాలోచేరిన కోనాయిగూడెంగ్రామపట్వారిగా నున్న మహాశయపురుషులు. దేశభక్తులు, పరోపకారపరాయణులు, దిట్టమయిన ధైర్యశాలి, మంచివిజ్ఞానము కలవారు, మాఖమ్మంతాలూకాలో దేశీయసంస్థలు ఏవి బయలుదేరినను మూలపురుషులువీరే. వితంతువివాహములు, రజస్వలానంతరవివాహములు, అస్పృశ్యతానివారణము అను యీమూడువిషయములందు వీరు క్రొత్తగ శ్రద్ధతీసుకొని అనేక సందర్భములందు వివాహముల చేయించిరి. వీరియీకృషిని తట్టుకొనుచున్న విధిచూచియోర్వలేక కొందరుసనాతనులవాండ్ర చెప్పుకొను బ్రాహ్మణ సోదరులు వీరి పంక్తి భోజనములకు రావని కట్టుబాటు పెట్టిరి. అయినను వీరు దిట్టమయిన ధైర్యశాలియగుటచే యిట్టి యవాంతరములను లక్ష్యపెట్టక తమ ఉద్దేశములను పట్టుదలగా నెరవేర్చుచుండిరి. మ. రా. రా. శ్రీ లక్ష్మీనారాయణరావుగారు యిప్పటికి అయిదు మాసములనుండి శ్లేష్మరోగముచే బాధపడుచుండిరి. ఖమ్మంలో నుండి డాక్టరులు వైద్యముచేసి ఔషధములు ఇచ్చుచుండిరి. వీరిలో ముఖ్యముగా మ. రా. రా. శ్రీ డాక్టర్ వెంకటనారాయణ సస్త్రిగారున్నారు. రా. శ్రీ డాక్టర్ రామచంద్రరావుగారున్ను ఎక్కువశ్రద్ధ తీసుకొని తీవ్రప్రయత్నములు చేసియుండిరి. కానివారికృషిని వ్యర్థమాయెను. మ. రా. శ్రీ. లక్ష్మీనారాయణరావుగారు ౩౦-౮-౪౪ తారీఖున సాయంత్రము ౯ గంటలకు మేనాలో ఖమ్మంనుండి బయలుదేరిరి. వారిస్వగ్రామములో స్వగృహము ముందర మేనాదింపునంతట వారికాలము నిండుచున్నది. గ్రామజనులందరు మేనాచుట్టుముట్టుకొని విలపింపసాగిరి. ఆ దుఃఖమును ఉపశమింపచేయలేని వయస్సున గ్రామస్థులును సోదరులు వీరిని మేనానుండి తీసి మంచముపై పరుండబెట్టిరి. ఆరాత్రి గ్రామజనులందరు గురంతలు గుంపులుగా వచ్చి వీరిని చూచి కన్నీరుపెట్టుకొనుచుండిరి. తన ప్రేమపాత్రులయిన ప్రజలను చూచి మ. రా. రా. శ్రీ లక్ష్మీనారాయణరావుగారు కన్నీరుకార్చుచుండిరి. వీరికొమారులగు మ. రా. రా. శ్రీ వెంకటరామారావుగారు కీర్తిశేషులు పంచముపయిహాస్పందించి తనపితృవియోగమునకు చింతిల్లుచుండిరి. తన ప్రియమైనవీరిని అంతిమదర్శనమునకై రాబడిన ప్రజలచే అధికము క్రిక్కిరిసిపోయెను. అంత్యసందేశములను కోరుచుండిరి చెప్పుటకు ప్రయత్నించుచుండెను కాని దైవానుగ్రహము తప్పుటచేత ౩౧-౮-౪౪ తారీఖున ఉదయము ఘ. ౮-౩౦ నిమిషములకు పరలోకమునకరిగిరి. వీరిదహనసంస్కారవిషయములో బ్రాహ్మణులెవ్వరును వీరింటికి గావద్దని యింతవరకే కట్టుకట్టియుండిరి ఎట్లాయని అంతరము విచారముతోనుంటిమి కానివందనం గ్రామకాపురస్థులగు బ్ర. శ్రీ. రంగుభొట్ల వెంకటప్పావధానులున్ను వానికులగు బ్ర. శ్రీ రంగుభొట్ల రామకిష్టయ్యగారున్ను యింటిలో పాల్గొనిదహనసంస్కారములు క్రమముగా నిర్వహించిరి. వందనములు వారికి హార్దికృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచున్నాము. మా రైతుసోదరులు కీర్తిశేషులపయి గల అభిమానాశయములను భక్తివిశ్వాసములను వెల్లడించుటకయి మాపల్లెటూళ్ల ఆచారముప్రకారము నొకయింబోతును వేసి సమస్తజనులకు అన్నదానము చేయవలెనని కుతూహలపడుచున్నాము.

ఇట్లు రాయల వీరయ్య
కోనాయిగూడెం

పరలోకమున కేగిన దేశాభిమాని

కోనాయిగూడెం లక్ష్మీనారాయణ మరణవార్త. విసుగుకలెనాకు తెలియవచ్చినది. వారిమరణమువలన జాతీయనష్టము. వారసమానదేశాభిమానముగల ఉత్తమ పురుషులు. వారుసర్వదా పేదలయొక్కయు రైతులయొక్కయు సమస్యలపట్లపరిపూర్ణవిశ్వాసశ్రద్ధతో కృషిచేసియుంటుటచే దరిద్రనారాయణులని రైతుబాంధవులని చెప్పవచ్చును. వారికృషినలన రైతులు విశ్వాసపాత్రుడగు మిత్రునికోల్పోయినారు; లక్ష్మీనారాయణగారు సంఘసంస్కరణములో అమూల్యమైన అసమానమయినసేవగావించియుండిరి. మొన్న జరిగిన ఆంధ్ర మహాసభకు వారుచేసినసేవచెప్పుటకు వీలులేదు వారి మరణమునకు నేను మిక్కిలి చింతించుచున్నాను.

ఇట్లు. వర్సింగ్ప్రసాదు.
టెంబర్ మర్చెంటు, ఖమ్మము.

బొంబాయిలో హైదరాబాదీయుని యాంత్ర నైపుణ్య ప్రదర్శనము

౩ ఫర్వరి ౧౯౪౪ ఫ:—

హైదరాబాదునివాసుడగు మొహ్సీ ఆర్కిటెక్టు సేసగారు గొప్పయంత్రనిపుణులు వీరు మొన్న మానేజ్ పార్క్ చెక్కలో తమనైపుణ్యమును జూపియుండిరి. వీరు మొన్న బొంబాయి వెళ్లినారు. అక్కడగూడా తమకుగల నైపుణ్యమును జూపించగలరని తెలియుచున్నది.

దేశములో పరిశ్రమలు అభివృద్ధి చెందవలెను

ముడివస్తువులు విదేశములకు పోరాదు.

మున్సబ్ దారుగారి ఉపన్యాసము

ఈ ఫిబ్రవరి ౨ వ తేదినాడు బొంబాయి వాణిజ్య భారతమండలియొక్క ౨౭ వార్షికోత్సవమున నుపన్యసించుచు మన్సబ్ దారుగారు తమ అధ్యక్షోపన్యాసమునందీక్రింది సంగతులను తెలియబరచిరి:—

ఇండియాలో ఎక్కువయగుచున్న జనసంఖ్య, నిరుద్యోగము, బిదతనము—వీటికి దివ్యౌషధము ముడిసరకులను మనమే ఉపయోగయోగ్యమగు సరకులుగా తయారుచేసుకొనుట. ఆతయారు చేయుటలో తెలివితేటలను మనమే సంపాదింపవలెను. మొదటిలాభము, అట్టిపరిశ్రమలవలన ఎంతమందికో జీవనోపాధి ఏర్పడును. మన ముడివస్తువులు మనము విదేశములకు అమ్ము ధరలకన్న, ఆదే ముడివస్తువులను ఉపయోగయోగ్యమగు సరకులుగా తయారుచేసి అంతకన్న చాలఎక్కువ ధరలకు మనకు విదేశీయులమ్మి అనేకకోట్లు లాభముపొందుచున్నారు. ఆ ముడివస్తువులను ఇచ్చటి పరిశ్రమలే సరకులుగా తయారుచేసినయెడల ఆడబ్బు మనదేశములోనే నిలువయుండును. ఇది రెండవలాభము.

ముడివస్తువుల నిచ్చటిపరిశ్రమదారులే సరకులుగా తయారుచేయుచున్న యెడలవ్యవసాయదారులు పంటవస్తువులనిచ్చటనే వారికమ్మవచ్చును. తగినధరలు వారికిలభింపగలవు. విదేశములకు గతిలేక ఎగుమతిచేయువస్తువులకు యంత్రసహాయము మూడునాలుగింతలు సులభముగా పండించగల పాశ్చాత్య వ్యవసాయ దేశములనుండి పోటీవచ్చి సరియగుధరలు లభించుటలేదు- పోటీవలన ఇంతవరకు అమ్ముడుపోయినంత ఇప్పుడు అమ్ముడుపోవుటలేదు. విదేశమార్కెట్లపై ఆధారపడియుండుట చాలప్రమాదకరము కాన మనదేశములో పరిశ్రమలెక్కువగుట వ్యవసాయదారు నిపంటవస్తువులు మంచిధరలకు అమ్ముడుపోవుటకు మార్గము. విదేశపు మార్కెట్టులలో మనదేశపు పండ్లకు, బియ్యమునకు, గోధుమలకు, చక్కెరకు ధరలీవరకే తగ్గెనని జ్ఞప్తియందుంచుకొనుడు. పరిశ్రమలవైపు దృష్టినుంచిన వ్యవసాయము మూలబడుననువాదము అర్థశూన్యము పరిశ్రమలు ముడివస్తువులకొని వాటిపంట కుత్సాహము కలిగించును. ఇది మూడవలాభము. మనదేశములో పరిశ్రమలు బాగుగా అభివృద్ధిపొందుట ముఖ్యలాభము.

మనపరిశ్రమలు అభివృద్ధిపొంది తయారుచేయువస్తువులకిచ్చట విదేశపుపోటీ ఎక్కువై సరియైనఅమ్మకము లేకున్న చాలనష్టము కలుగును. గాన పోటిచేయు విదేశసరకులపై హెచ్చుసుంకముల విధించుటఅత్యవసరము. ఇంతవరకు మనదేశపు సుంకములపద్ధతి ఒకసూత్రప్రకారమునడపలేదు. ఇకముందు పైసూత్రముప్రకారము దానిని సవరింపవలెను.

బయటినుండి అచ్చుబడి వచ్చుపుస్తకములకు సుంకములేదు. అచ్చట చౌకగ అచ్చగుటవలన ఇచ్చటిగ్రంథకర్తలును అచ్చటనే అచ్చువేయించుచున్నారు. ఇందువలన ఇచ్చటి అచ్చుపనులు మూలబడుచున్నావి. విద్యుచ్ఛక్తి శాస్త్ర

ములకవసరమగురకపు ఉక్కు విదేశములనుండి దిగుమతికాబడుచున్నది. ఈ దేశములోను అట్టి ఉక్కు తయారుచేయుచున్నారుగాని అచ్చటియంత చౌకగాదు, అందువలన నాపరిశ్రమ మూలబడి యున్నది.

నేతబట్టలను పెద్దగిడ్డంగులలో పాడుగాకుండ పెట్టియుండుటకు వలయు పరికరములన్నియు చౌకగా విదేశములనుండి వచ్చుచున్నవి. ఆపరికరముల నిచ్చట కొనువారెవరు.

లోహములవిషయము పరిశీలించిన ముడి లోహములకు, తయారైవచ్చువాటి వస్తువులకును దిగుమతిసుంకములో భేదములేదు.

నూరేండ్లఆయుస్సు రహస్యము

జపానీయుడొకడు చెప్పినమాటలు

సాధారణముగా నూరేండ్లు జీవించియున్నవారలను అరుదుగా చూచుచుందుము. కృతయుగము త్రేతాయుగములలో మెంతవరకువాడు మెక్కువగానుండిరో యేమోగాని యీ కాలము లవారుఅరుదే. జపానులోయిప్పుడు నాగోయా అనుపేరు గలవాడొకడు. అతనికినూరేండ్లునిండినవి. మఱిరండేండ్లు తనకాయుస్సు గలదనిఅతనికి గట్టినమ్మకము. అతడుచూచుటకు ౭౦యేండ్ల వయస్సుగల వానివలెయుండును.

అతడుయింతకాలము బ్రతుటకు అతడుతనజీవితము గడుపునియమములలో యేమైన రహస్యమున్నదాయని కనుగొనుటకై కొందరుపత్రికావిలేఖరులుఅతనినిఅనేక ప్రశ్నలడిగిరి. అతడుఅప్రశ్నలకు సమాధానము చెప్పుటలో తనకు త్రాగుడుఅలవాటు లేదనియు సిగరెట్లు త్రాగుట యలవాటున్నదనియు, ... అభ్యాసమనియుచెప్పెను. ఇప్పటికినిఅతడు ప్రతిరోజు సామాన్యముగా అందరును ఉపయోగించు పొగాకుకంటె మూడింతలెక్కువ ... ఉపయోగించుచు ననిచెప్పెను. టీత్రాగుటయంటే మిక్కిలియిష్టము. చురుకుకల్గించు పానీయముల త్రాగడట.

ఇకఆహారవిషయము. ఎన్నడును మితిమీరి భుజించుట. ఫలానిదేతినకు కావలెనని ఆహారనియమములేదట. పశుమాంసము, కూరగాయలు అన్ని పనికివచ్చునట. ఒక్కఆహార నియమము మాత్రముకలదట. సరిగా ఉదయము ౬గంటలకు ప్రాతర్భోజనము, సరిమధ్యాహ్నపు మధ్యాహ్నభోజనము, సాయంకాలం ౬గంటలకు సాయంభోజనము జరుగవలయునట. అయిదునిమిషములుఆలస్యమైనను ౮౧యేండ్ల భార్యకును, ౬౦యేండ్ల కూతురినికి చెప్పుదెబ్బలే.

రాత్రి ౧౦గంలకును ౧౧గంలకును మధ్యనిద్రపోవుదురట. పేకువజామున ౫గంటలకు సరిగా నిద్రలేచెదరట.

ఆయనయెత్తు ౫౹అడుగులట బరువు౧౩౦ పౌండ్లట. ఇప్పటికిని కండ్లు చక్కగా కనబడునట, చెవులు బాగుగావినబడునట.

"నాకుజాకర్లంటె యెన్నడుగిట్టదు. నేనెప్పుడుకూడఒకడాక్టరుకైనాసలహాకై అడుగుటలేదు, నేనెప్పటికైనను అడుగదలచుకొనలేదు. నాకాలముతీరినప్పుడును డాక్టర్లను పిలిపించినను నాకేలాభమున్ననిసరే నేమరణించక తప్పదు." అనిక యునచెప్పినాడు.

ప్రాచీన హిందూసంఘములో న్యాయపాలన

సర్. పి. యస్. సివస్వామయ్యర్ గారి ఉపన్యాసము

మద్రాసులో ఫిబ్రవరి ౭ వతేదివాడు మద్రాసు విశ్వవిద్యాలయ సెనేటుభవనములో "కులము, చట్టము, న్యాయశాస్త్రము" అను విషయములను గూర్చి కమల ఉపన్యాసములలో రెండవఉపన్యాసమునిచ్చుచు సర్. పి. యస్. శివస్వామయ్యరుగారు సందర్భవశమున ప్రాచీన హైందవ న్యాయ పరిపాలనగూర్చియు క్రిందియభిప్రాయముల వెలిబుచ్చిరి:—

ప్రాచీన హిందుసంఘమునందు ఇప్పటిప్రజాస్వామ్య సిద్ధాంతముపై నాధారపడిన సమభావములేదు. కులము, మతములపైఆధారపడియుండిన సాంఘికాధికారమే ప్రధానమైయుండెను. న్యాయము, నిష్పక్షపాతములను గుణములు అత్యంతప్రధానమని హిందువులుతలంచి నప్పటికిని, సంఘమందలి ప్రతివ్యక్తినిన్ని తనస్థానమును విధినిగుర్తించి, దానిని నిర్వహించునట్లు చేయుటవలననే సంఘము చెక్కుచెదరకుండు ననివారు భావించిరి. సాంఘికవ్యవస్థయందు వారేర్పచినఅసమభావములే న్యాయపరిపాలన యందు ఎడవర్తింపకపోలేదు. కులము, కులమువకును, స్త్రీలు పురుషులకును, సివిల్, క్రిమినల్ గొట్టములు రెండిటను భేదములు పాటింపబడెను. శిక్షలున్ను, న్యాయాధికారుల నిర్మాణమున్ను, సాక్షులయధికారమునసమర్థయున్న పరీక్షలున్న, కక్షిదారులయొక్క కులమునుబట్టి మార్పునొందుచుండెను. ఋణస్థునివద్ద వసూలుచేయవలసిన వడ్డీ నిషయములోనైతి మిట్టిభేదములు పాటింప బడుచుండెను. రాజులకుచెంద వలసినబాకీలకంటెనుముందు బ్రాహ్మణులబాకీలే వసూలుచేయ బడుచుండెను. ప్రాచీనకాలమునందు మానవష్టమునకు శిక్షఆకక్షిదారుల కులమునుబట్టి నిర్ణయింప బడుచుండెను. బ్రహ్మ, క్షత్రియ, వైశ్యజాతులు మూడింటికిని చెందినవారినెవరైనను శూద్రుడుఅగౌరవపరచునే నిఅతనికి విధింపబడుశిక్షచాలాకఠినమైయుండెను. శూద్రుల విషయములో ఇంతటిఅక్రమపుశిక్షలుండుట యొకటి. మరికొన్ని సందర్భములందు దోషియొక్క అగ్రజాతినననుసరించి శిక్షయున్న హెచ్చింపబడుచుండెను. ముఖ్యముగా దొంగతనమునకు వైశ్యునకువిధింపబడు జుర్మానకురెండింతలును, క్షత్రియునకైనచో నాల్గింతలును, బ్రాహ్మణునకు యెనిమిదింతలును అధికమైయుండెను. రాజే దొంగతనముచేసెనేని వేయింతలు అధికమైయుండెను.

ఎవరైనను బాధలో నుండిరేని వారికిసాయముచేయుట ప్రతివ్యక్తికినివిధిగా ధర్మశాస్త్రకులు నియమించియుండిరి. సాయపడదగిన స్థితియందుండి సాయమొనర్పదేని అట్టివానికిశిక్ష విధింపబడుచుండెను.

బొంబాయిబ్రాడుకాస్టు డైరెక్టరు

ఇండియన్ స్టేటుబ్రాడుకాస్టింగుసర్వీస్ యొక్క బొంబాయి బ్రాడుకాస్టింగుస్టేషన్ డైరెక్టర్ అగు ... ఫిబ్రవరి ... తేదివాడు హైదరాబాదునకువచ్చిరి. వారికిచక్కటి ... అధికారులు ... ఇక్కడ ... గంటలకువచ్చి చూచిరి ... వారికిస్వాగతమొసంగి సేవనుఅంతటను చూపిరి. ఈరాష్ట్రములో రేడియోలోప్రజలకు అభిరుచిగలిగించుటకై ... నే

మద్రాసులోచేయబడుచున్న పనినివిని ... సంతోషించిరి. ... గంటలకువారు ఇంగ్లీషులో ఉపన్యాసమొసాయగా అది బ్రాడుకాస్టుచేయబడెను. ... కొద్దికాలములోనే హైదరాబాదీయులలో రేడియోయందు అభిరుచికలిగినందుకు ... మెచ్చుకొనిరి. ... రేడియోఅభిరుచిగలిగినందులకు ప్రశంసింపబడిరి. హైదరాబాదులో రేడియోను ముందుముందు మంచిరోజులున్నవని వారికినమ్మకముకలిగినట్లుచెప్పిరి.

దుస్తులకై పాశ్చాత్య స్త్రీల ఖర్చు

పాశ్చాత్యదేశములలో స్త్రీలకు ఒకరోజు రుచించు దుస్తులు మరియొకరోజు రుచించకపోవుచున్నవి. ఇందువల్లనేస్త్రీలు దుస్తులకై అపరిమితముగఖర్చుచేయుచున్నారు. ఈబలలోపము నుకనుగొని దుస్తులకుట్టువాండ్రుకూడ తమపరిశ్రమవల్ల తమకు యెక్కువలాభమువచ్చుటకై పన్నుయుక్తులుకూడ చిత్రవిచిత్రముగానున్నవి. ఫ్రాన్సుదేశములోనిప్యారిసునగరము యిట్టిదుస్తులఫ్యాషనులకు వైభవములు రాజధాని. ... పండిత మోతిలాల్ నెహ్రూగారు కాంగ్రెసులోచేరకముందు మంచి ప్లీడర్ ప్రాక్టీసులోనుండి మంచిసంపాదనచేయుచుండినపుడు తినదుస్తులను ప్యారిస్ లో చాకలివాండ్రచే ఉతకవేయించి తెప్పించుకొనెడివాడట. అప్యారిస్ లోని దర్జీవాండ్రు ప్రపంచములో మంచిదుస్తులతోకూడ కోరముగల స్త్రీలపేరపట్టికనొకదానిప్రకటించుచున్నారు. ఈసంవత్సరముపట్టికలో పేర్కొనబడిన అమెరికాస్త్రీలలో ప్రతియొక్కరును సంవత్సరము ఒకటింటికి ౫౦౦౦౦డాలర్లను (కల్దారు నాణ్యములలో దాదాపు రూ॥ ...) దుస్తులకై ఖర్చుపెట్టెరట. ఈపట్టికలను ప్రకటించిదర్జీవాండ్రు ఒక్క డబ్బుఖర్చుపెట్టుటమాత్రమే ఏస్త్రీకి గానితమపట్టికలో మొదటిస్థానమిచ్చుటకు చాలదనియు, వారిఅందము, తెలివి మొదలైనవికూడ గమనింపబడుననియుచెప్పుదురు. కానికొందరుఅపుకము కటిమాటలనియు వారకములో ఈపట్టికలప్రకటించు దర్జీవాండ్రవద్ద యెక్కువడబ్బులు దుస్తులకై ఖర్చుచేసినస్త్రీలకేఅపట్టికలలో స్థానము తప్పకలభించుననియుచెప్పుచున్నారు. నిజముసులభముగా ఊహింపవీలైనదే.

దగాపడవద్దు

అమీరుపేట తాలూకా యల్లారెడ్డిగూడెం పట్వారిగిరి మాషునిమయమై ఉకిసింగ (వాయబడినప్రకారము జరుగుచున్నట్లు తెలియుచున్నది.

విశ్వనాథరావు పట్వారిగారితమ్ముడు రామచంద్రరావుగారు పట్వారి ఊమాషును అన్యాక్రాంతము చేయదలచినాడు. ఈమాషు పట్వారిగిరికి సంబంధించినది. అందువలన భానూసుప్రకారము విక్రయము కాజాలదు. కాబట్టి ఎవరును కొనగూడదు. కొన్న యెడల ఖబ్జాకాజాలదు. సర్టు దానికి జవాబుదారి కాగలదు.

తరి-ఖుష్కి మల్హా

అకబుకౌవులి భూమి

మక్తపాశంబౌవులిభూమి

దేరుతాలాబు భూమి

రెండుయిండ్లు

మోతెమదు కమిటి

శివరాజ బహద్దరు నేట

సంస్థానాధిపతులకు క్రొత్త ప్రదేశము లిచ్చుట యెందుకు

డెయిలీ మెయిలు పత్రిక ఊహించు కారణము

[illegible] డెయిలీ మెయిలు పత్రిక [illegible]

[illegible] సంస్థానాధిపతు [illegible]

భాకీలను మాఫీచేసెదమనియు, క్రొత్త ప్రదేశములను యిచ్చెదమనియు తియ్యని మాటలు చెప్పి తమవలలో చిక్కించుకొనుటకు చేయబడు యత్నములను సంస్థానాధిపతులు జాగ్రత్తతో గుర్తింపవలెను.

[illegible] ముఖ్యాంశములలో సంస్థానాధిపతులు తమహక్కులను వదలుకొన్నచో [illegible] సంస్థానాధిపతులు యిప్పుడు తమస్థానములోనే [illegible] డెయిలీ మెయిలులో వ్రాయబడెను.

[illegible] సంస్థానాధిపతుల [illegible] డెయిలీ మెయిలు ప్రకటనలో [illegible] యున్నారు.

[illegible] స్త్రీసమ్మానము

[illegible]

పత్రికా నిర్వాహకులకు హక్కు

[illegible]

[illegible] మంది స్త్రీలను పెండ్లియాడినవాడు

[illegible]

[illegible]

బంగారమునుమించిన లోహము

[illegible]

[illegible]

[illegible]

[illegible] చేయుట,

రైల్వేలలో సనాతనులకు సౌకర్యాలు

[illegible] సనాతనుల [illegible] రైల్వే [illegible] సనాతనులకు [illegible]

* * * *

ఆకాశవాణి

[illegible]

[illegible] హజ్ యాత్ర

[illegible]

[illegible] సంస్థానాధిపతుల గోల

[illegible]

వేటలో చంపినదానినెల్ల తినువారు

[illegible]

భారతీయ సైనికుల సామర్థ్య ప్రశంస

[illegible]

[illegible]

మహారాజుల వైభవములు

[illegible]

చందాదారులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనచేయించి మీ వ్యవహారమునందు లాభము గాంచుడు. ఈపత్రిక నిజాం రాష్ట్రమునందంతటను [illegible]. ప్రకటనరేట్ల వివరములకు:—"మేనేజరు గోలకొండపత్రిక" హైద్రాబాదు, అని వ్రాయుడు.

REG. No. N. 45

Reg. No. M. 2186

STAMP

Printed and published by L. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy